VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం నంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

విశాలాంధ్ర

నంపుటి 18 నంచిక 288] విజయవాడ 23—1—1969 గురువారం [6 పేజీలు 12 పై.

గౌతమి పంపులు
వాడి మీ నీటి సమస్యలను తీర్చుకోండి
స్వాంధర్ యండస్ట్రియల్ ఇంజనీరింగ్ కంపెనీ
మచిలీపట్నం, మొగల్రాజపురం, విజయవాడ-2.
ఫోన్ నెం. 4839 & 4840

తెలంగాణాలోని నాన్‌ముల్కీ ఉద్యోగుల్ని తొలగిస్తూ ఉత్తర్వు

ఆంధ్ర ప్రాంతంలో ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన, రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెల్లడి

హైదరాబాద్, జనవరి 22

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగాలలో నియమింపబడిన నాన్‌ముల్కీలందరినీ ఫిబ్రవరి 28 లోగా ఉద్యోగాల నుండి తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

వీరికి ఆంధ్ర ప్రాంతంలో ప్రత్యామ్నాయ ఉపాధులు కల్పించడానికి నిశ్చయించింది.

వీరికి ఆంధ్ర ప్రాంతంలో ప్రత్యామ్నాయ ఉపాధులు కల్పించడానికి నిశ్చయించింది.

అఖిలపక్ష నాయకుల సంయుక్త ప్రకటన వెలువడిన 48 గంటలలోనే రాష్ట్ర ప్రభుత్వం పై ఉత్తర్వు జారీచేసింది.

తెలంగాణా మిగులురాష్ట్రం రెక్కలు తెల్చడానికి అక్కౌంటెంట్ జనరల్‌హోదాలో ఒక అధికారిని నియమించడానికి భారత ఆడిటర్ జనరల్ అంగీకరించారు. ఈ అధికారి ఒకవారం రోజుల్లోనే హైదరాబాద్‌కు వస్తారు.

తెలంగాణా మిగులురాష్ట్రం నిర్ణయం వివియోగాలకు సంబంధించిన వ్యవహారాలు చూడడానికి ఆర్థికశాఖలో ఒక ప్రత్యేక విభాగాన్ని సైతం ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

ఈ విషయాలను రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. టి. రాజు నేడిక్కడ పత్రికా సమావేశంలో ప్రకటించారు.

అఖిలపక్ష నాయకుల సంయుక్తప్రకటనలో పేర్కొన్న అనేకఅంశాలపై రాష్ట్రప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకొంటున్నదని ఆయన అన్నారు.

తెలంగాణా వారికి కేటాయించిన ఉద్యోగాలలో నియమింపబడిన తెలంగాణేతరులను తక్షణమే తొలగించాలని. అలా తొలగించిన వారికి అవసరమైతే ఆంధ్ర ప్రాంతంలో ఉద్యోగాలు కల్పించాలని అఖిలపక్ష నాయకుల సంయుక్త ప్రకటనలో పేర్కొన్న విషయం పాఠకులకు విదితమే.

ఇలాంటి ఉద్యోగుల జాబితాను ఫిబ్రవరి 10 వ తేదీ లోగా రూపొందించి ఉన్నతాధికార్లకు పంపాలని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకూ ప్రభుత్వం ఆదేశించింది.

నాన్ ముల్కీ ఉద్యోగుల నందరినీ ఉద్యోగాలనుండి తొలగించినట్లు అయాశాఖల అధికారులు మార్చి7వతేదీలోగా సర్టిఫికెట్లు దాఖలు చేయాలని సైతం ఆదేశించింది

ఈ ఆదేశాలను అమలు పరచడం ప్రభుత్వశాఖల ప్రధానాధికార్ల విధి. అలా విఫలమైన అధికార్లనూ శిక్షించడం జరుగుతుందని కూడా ప్రభుత్వం పేర్కొన్నది

ఆంధ్రలో ఉద్యోగాలు

ప్రభుత్వం చేసిన ఈ నిర్ణయాన్ని అమలు జరపడానికి ఇద్దరు సీనియర్ ఐ. ఎ. ఎస్. అధికార్లను దాఖ్తులుగా నియించింది.

తెలంగాణాలో తొలగించిన ఉద్యోగులందరికీ ఆంధ్రలో చాలినన్ని ఉద్యోగాలను సృష్టించేందుకు ఫిబ్రవరి20 లోగా ప్రతిపాదనలు పంపాలనిగూడా రాష్ట్ర ప్రభుత్వం వారికి వేతనాకి మీదని ఉద్యోగాన్నీ తెలంగాణా వారికి యివ్వాలి.

ప్రభుత్వశాఖ ప్రధాన అధికార్లందరికీ ఆదేశించింది.

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహింపబడే విద్యుచ్ఛక్తి బోర్డు తదితర చట్టబద్ధ సంస్థ లన్నింటినీ ప్రభుత్వశాఖలుగా పరిగణించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం లోగడనే కేంద్రానికి లేఖరాసింది.

పబ్లిక్ ఎంప్లాయ్‌మెంటు రూల్సుప్రకారం ప్రభుత్వోద్యోగాల విషయంలోవలెనే ఈ సంస్థలలోని ఉద్యోగాలను సైతం తెలంగాణా వారికి ప్రత్యేకించడం జరుగుతుంది.

కేంద్ర ప్రభుత్వ ఆ దేశాల ననుసరించి సమన్వయ సీనియారిటీ జాబితాలను ఒక మాసం లోగా పూర్తి చేయాలని కూడా రాష్ట్ర ప్రభుత్వశాఖ లన్నింటినీ ఆదేశించడం జరిగింది.

ఆడిటర్ జనరల్ నియమించే అధికారి రాకను గురించి తెలంగాణా ప్రాంతీయ కమిటీకి తెల్పిః ఆ అధికారితో సత్వరమే చర్చలు జరపవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

తెలంగాణా వారికి కేటాయించిన ఉద్యోగాలలో సేవ్ ముల్కీలు ఎంతమందిఉన్నారో అధికారయుతమైన సమాచారం లేనప్పటికీ, దాదాపు 4 వేల మంది ఉద్యోగులు వుంటారనీ. వీరిలో 2500 మంది దాకా ఉపాధ్యాయులనీ భావించబడుతున్నది.

1959 లో భారత ప్రభుత్వం రూపొందించిన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ రూల్సు ప్రకారం ఈ క్రింది కేటగిరీలకు చెందిన ఉద్యోగాలు తెలంగాణా ప్రాంతం వారికి కేటాయించారు.

1. సచివాలయ శాఖలకు సంబంధించి, హైదరాబాద్, నికింద్రాబాద్‌లో వున్న ప్రభుత్వ శాఖల ప్రధాన కార్యాలయాల్లో ప్రతి మూడు భాగాలలోనూ, రెండో భాగంలో తెలంగాణావారిని నియమించాలి. రైక్రెట్ రిక్రూట్‌మెంటు ద్వారా నియమించే నాన్‌గజెటెడ్ ఉద్యోగాలకు ఈ నిబంధన వర్తిస్తుంది.

2. తెలంగాణా ప్రాంతంలోని ఇతర ఆఫీసుల్లో.

(అ) అన్ని నాన్‌గజిటెడ్ ఉద్యోగాలు.
(ఆ) తహసీల్‌దార్ల ఉద్యోగాల్నీ.
(ఇ) స్థానికసంస్థలలో నెలకు 3 వందల వేతనానికి మించని ఉద్యోగాల్నీ తెలంగాణా వారికి యివ్వాలి.

ఉస్మానియా విద్యార్థి సమ్మె కొనసాగింపు

హైదరాబాద్, జనవరి 22

గత 8 రోజులుగా జరుగుతున్న ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మె నేడుకూడా ప్రశాంతంగా జరిగింది. ప్రత్యేక తెలంగాణను కోరుతున్న వేర్పాటు దోరణల విద్యార్థి వర్గం, తెలంగాణా రక్షణల అమలను కోరుతున్న విద్యార్థి వర్గం, సమ్మెలను కొనసాగిస్తున్నవి.

రక్షణల అమలను కోరుతున్న విద్యార్థులు యాథావిధిగానే విశేకవర్సిటీ కళాశాలవద్ద ధర్నాలు చేశారు. వేర్పాటు తత్వ వర్గం నేడు ఎప్పటి వలె నికాం కళాశాల వద్ద సమావేశంగాక యూనివర్సిటీ ఆవరణలో సమావేశమైనారు.

ఇక్కడికి అందిన సమాచారం ప్రకారం మెదక్ జిల్లాలోని జహీరాబాద్ వద్ద 500మంది విద్యార్థులు పోలీస్ స్టేషన్‌పై రాళ్ళు వేశారనీ, విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు గాలికొనికి కాల్పులు జరిపారని తెలుస్తున్నది.

పాల్వంచలో పోలీసు కాల్పులు

భద్రాచలం, జనవరి 2

భద్రాచలానికి సమీపంలోని పాల్వంచలో తెలంగాణాఆందోళన నోద్యమ ప్రదర్శకులపైపోలీసులు నేడు లారీచార్జీజరిపి, ఆ పిమ్మట కాల్పులు సాగించారు.

ఈ సందర్భంగా జరిగిన సంఘర్షణలో ఒక పోలీసు కానిస్టేబుల్‌కు తలపై గాయాలు తగిలాయి.

భద్రాచలం నుండి ఆర్. టి. సి.బస్సుల రాకపోకలన్నీ రద్దు చేయబడినాయి. పాల్వంచలో సీనియర్ పోలీసు అధికార్లు మకాం పెట్టారు. థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రం చుట్టూగట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

ఈ థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రంలో పనిచేస్తున్న వెయ్యిమంది ఆంధ్ర ఉద్యోగులను తక్షణమే తొలగించాలని, ఈ ప్రదర్శకులు డిమాండ్ చేయడంతో ఈ పట్టణంలో ఉద్రిక్తత నెలకొన్నది.

కోదాడ విద్యార్థులపై పోలీసుల దాడి

హైద్రాబాద్, జనవరి 22

నల్గొండజిల్లాలోని కోదాడ గ్రామంలో పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ ఎటువంటి కవ్వింపు లేకుండానే నిరాహారదీక్ష జరుపుతున్న విద్యార్థుల నాయకులను కొట్టారని ఇక్కడికి అందిన సమాచారం తెలుపుతున్నది.

రామకోటేశ్వరరావు అనే విద్యార్థి నాయకున్ని పోలీసులు కొట్టి, కస్టడీలోనికి తీసుకున్నారు. 500 మంది విద్యార్థులు నిరాహారదీక్ష శిబిరంవద్ద చేరడంతో పోలీసులు వాన్‌లో వచ్చారు. ఆ గ్రామాన్ని సందర్శిస్తున్న జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ బి. ధర్మదీక్షం జోక్యం చేసుకొని, విద్యార్థులను కవ్వించ వలదని పోలీసులను కోరారు.

అక్కడ చేరిన విద్యార్థులూ ప్రజలను ఉద్దేశించి శ్రీ ధర్మదీక్షం ప్రసంగించారు. అరెస్టు చేసిన విద్యార్థి నాయకుని తక్షణం విడుదల చేయాలని ఆయన కోరారు.

అదిలాబాద్ విద్యార్థి నాయకుల నిరాహారదీక్ష

హైద్రాబాద్, జనవరి 23

స్థానిక సాంఘిక సంక్షేమ హాస్టల్‌నుండి 8 మంది విద్యార్థులను బహిష్కరించినందుకు నిరసనగానూ, తెలంగాణా రక్షణల అమలుకు నిరాహారదీక్ష చేస్తున్న శ్రీ రవీంద్రనాథ్‌ను బలపరుస్తూనూ అదిలాబాద్ విద్యార్థి నాయకులు శ్రీ పూర్ణచందర్రావు, శ్రీ సరసారెడ్డి నిన్నటినుండి నిరాహారదీక్ష ప్రారంభించినట్లు హైద్రాబాద్‌కు సమాచారం చేరింది.

బొంబాయి ఫ్యాక్టరీకి అమెరికా రుణం

న్యూఢిల్లీ, జనవరి 22

గర్భ నిరోధ పరికరాలు, వైద్యపరికరాల తయారీ నిమిత్తం బొంబాయిలోని ఒక ఫ్యాక్టరీకి ఆర్థిక సహాయంగా అమెరికా రు. 80 లక్షల రుణం మంజూరు చేసింది. ప్రతి సంవత్సరం 25 లక్షం పిల్స్‌ను

ఒంగోలు కళాశాల విద్యార్థి ఆందోళన

ఒంగోలు, జనవరి 22

విద్యార్థి ఫెడరేషన్ నాయకత్వాన జనవరి 23 నుండి "నిరవధిక నిరాహారదీక్ష" ప్రారంభించాలని ఒంగోలు సి. ఎస్. ఆర్. శర్మా కళాశాల విద్యార్థులు నిర్ణయించారు.

కళాశాల విద్యార్థులకు సైకిల్‌షెడ్డులు, పాయిఖానాలు, లైటింగ్ గదులు, తదితర సౌకర్యాలను కలిగించమని ఎన్నో సంవత్సరాలుగా విద్యార్థులు కళాశాల నిర్వహకులకు ఎన్ని విజ్ఞప్తులు చేసుకున్నా ఫలితం శూన్యమైనందున, వాటిని సాధించుకొనేందుకు ఈ ఆందోళనను ప్రారంభించాలని నిర్ణయించారు.

పట్టణ విద్యార్థి ఫెడరేషన్ కమిటీ సమావేశంలో గతరాత్రి ఏకగ్రీవంగా ఈ నిర్ణయం గైకొనబడింది. (వి. వి.)

బల్గేరియా ప్రధాని జివ్‌కోవ్‌కు ఢిల్లీలో ఘనస్వాగతం

న్యూఢిల్లీ, జనవరి 22

మన దేశంలో 6 రోజుల పాటు పర్యటించేందుకు నేడుదయం ఢిల్లీ చేరుకున్న బల్గేరియా ప్రధాన మంత్రి టోడార్ జివ్‌కోవ్‌కు పాలం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రభృతులు ఆయనకు స్వాగతం యిచ్చారు.

ప్రపంచ శాంతి, వివిధ దేశాలమధ్య శాంతియుత సహకారాభివృద్ధికి భారతదేశం చేస్తున్న కృషిని శ్రీ జివ్‌కోవ్ విమానాశ్రయంలో చేసిన క్లుప్తమైన ప్రసంగంలో ప్రశంసించారు. భారత ప్రభుత్వ విదేశీ విధానం అంతర్జాతీయంగా దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసిందని అన్నారు.

తన తండ్రి రూపొందించిన విధానాన్ని శ్రీమతి గాంధి కొనసాగించటంపట్ల జివ్‌కోవ్ సంతసాన్ని వెలిబుచ్చారు.

1967 లో శ్రీమతిగాంధి తమ దేశంలో జరిపిన పర్యటనను బల్గేరియా ప్రధాని జ్ఞాపకంచేస్తూ "భారత - బల్గేరియా" ప్రజల మైత్రీ సంబంధాల అభివృద్ధికి ఉపయ దేశాల మధ్య పరస్పర స్నేహ సహకారాల అభివృద్ధికి ఆనాటి ఇందిరాగాంధి పర్యటన దోహదం చేసిందని చెప్పారు.

తానిప్పుడు భారతదేశంలో జరిపే పర్యటన యిప్పుడున్న స్నేహా సంబంధాలను మరింత దృఢతరం చేయటానికి ఉపయోగపడగలదన్న ఆశాభావాన్ని జివ్‌కోవ్ వ్యక్తం చేశారు.

తాను ఇందిరాగాంధికో జరిపేపర్యటన, ప్రపంచశాంతి, ప్రగతిపట్ల శ్రద్ధవున్న వారందరికి అవ్యక్తకరంగా పుండగలదని అన్నారు.

బల్గేరియా ప్రధానిని శ్రీమతి గాంధి ఆహ్వానించుతూ "నియమైన మిత్రుడు"అని సంబోధించారు. ప్రజల మన్ననలు గుర్తింపు పొందిన దౌత్యనీతిజ్ఞుడు అని శ్లాఘించారు.

భారత రిపబ్లిక్ దినోత్సవాలసందర్భంగా బల్గేరియా ప్రధాని ఢిల్లీలో వుంటున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా రాజధానిలో జరిగే ప్రదర్శనను తిలకించటంవల్ల భారత ప్రజలలోగల "భిన్నత్వంలో ఏకత్వం" కొంతవరకు అర్థంకాగలదని చెప్పారు.

మా ప్రజల ఉమ్మడి ఆశలు లక్ష్యాలు, మా జాతి ప్రజల పాత చరిత్ర కొంత అర్థం కాగలదని అన్నారు.

జివ్‌కోవ్‌తో సంభాషణలకోసం తాము ఎదురుచూస్తున్నామని ఇందిరాగాంధీఅన్నారు.

బల్గేరియా ప్రధాని రాక సందర్భంగా పాలం విమానాశ్రయాన్ని కనులపండువుగా అలంకరించారు.

విమానాశ్రయంనుంచి వచ్చేదారిలో నేలవారి ప్రజలు, బడిపిల్లలు, పుష్పాలు జల్లుతూ బల్గేరియా-భారత్ మైత్రి వర్ధిల్లాలని నినాదాలు చేశారు.

కొంతమంది బాలికలు విమానాశ్రయంలో హారతి యిచ్చి బల్గేరియా ప్రధానికి పుష్పమాలలు వేశారు.

బల్గేరియా ప్రధాని వెంటగల ప్రతినిధి వర్గంలో, విదేశాంగ మంత్రి, యంత్ర నిర్మాణ పరిశ్రమల మంత్రి ఉపప్రధాన్నాలవారుగల మొత్తం 30 మంది వున్నారు.

శంకుస్థాపన 'శివలింగాలు' తప్ప గంగాభవానీ దర్శనంకాదా!

ఇబ్రహీం పట్నం మంచినీటి పథకానికి మరో రాయి వేసే మహోత్సవం!

విజయవాడ, జనవరి 22

విజయవాడ తాలూకా ఇబ్రహీంపట్నంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రేపు (23 వ తేదీ) సాయంత్రం ఒక మంచినీటి పథకానికి 'శంకుస్థాపన' చేయబోతున్నారు. అయితే 7 సంవత్సరాల క్రితం సరిగ్గా ఇదే పథకానికి అప్పటి పంచాయతీ రాజ్ చీఫ్ ఇంజనీర్ శ్రీ బక్షుద్దీన్ అహమ్మద్ 'శంకుస్థాపన'చేసి ఉన్నారు.

కృష్ణానుండి సరాసరి 14 గ్రామాలకు రక్షిత నీటిసరఫరా చేసేందుకు ఉద్దేశించిన ఈ పథకాన్ని 1962 లో రాష్ట్రప్రభుత్వ మంత్రులు చేసింది. కేంద్ర మంత్రిత్వశాఖకు పంపారు.

అప్పటి పంచాయతీరాజ్ మంత్రి శ్రీ ఎన్. లక్ష్మీనరసయ్య ఈ పథకానికి 'శంకుస్థాపన గావించాలని తేదీలు నిర్ణయించటమూ, అయితే అప్పటి దేశ పరిస్థితుల (చైనా యుద్ధం) దృష్ట్యా ఆ కార్యక్రమానికి తాను రాలేక అందుకు పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీర్‌ను పంపటమూ జరిగింది. మంత్రికి బదులుగా శ్రీ బక్షుద్దీన్ అహమద్ 1962 లోనే 'శంకుస్థాపన' గావించారు. అయితే ఆనాటినుండి ఈనాటిదాకా ఆ పునాదిరాయి అతీగతి పట్టించుకున్నవారేలేరు.

అత్యంత ఉపయోగకరమైన ఈ పథకాన్ని అమలు పరచాల్సిందిగా ఆనాటి నుండీ స్థానిక ప్రజలు ఆందోళన జరుపుతూనే ఉన్నారు.

ఇటీవల కాలంలో ప్రభుత్వం తిరిగి ఆ పథకానికి అవసరమైన అంచనాలను తయారుచేసి తిరిగి పెంచర్లమ్మకోరింది.

ఈ పథకం యునిసెఫ్ సహాయక సంస్థం ఆధ్వర్యాన రూపొందించబడింది. ఆకమిటీ ఇంజనీర్లు ఈ ప్రాంతాన్ని దర్శించి ఇదిచాలా 'ఉత్తమమైన పథకం'అని తమ అమోదాన్ని ప్రకటించారు.

ఇబ్రహీం పట్నం నాలుగు గ్రామాలు. ఈలప్రోలు, తుమ్మలపాలెం, గుంటుపల్లి, రాయనపాడు, పైడూరుపాడు, కవులూరు, కట్టుబడిపాలెం, రొంతపల్లి, వెలుగేరు గ్రామాలనుంచి నీటిసరఫరా ఇచ్చే ఈ పథకం ఇంతకాలం అమలు జరపకపోవటంవల్ల, దేవరోజూవారీ అవసరాలకై రేలబ్రోలు తదితర గ్రామప్రజలు మైలున్నర దూరంనుండి మంచినీటిని తెచ్చుకొంటూ అవస్థలు పడాల్సి వస్తున్నది

ఈసారి స్వయంగా ముఖ్యమంత్రిగారే ఈ శంఖుస్థాపన గావిస్తున్నారు. కాబట్టి ఈ సారైనా నిజంగా పథకం అమలులోకి వస్తుందా లేక మరో శంకుస్థాపనకూడా జరగాలా అని స్థానిక ప్రజలు పరస్పరం ప్రశ్నించుకుంటున్నారు.

విదేశాలకు ద్రాక్ష ఎగుమతి

పరిశీలనకు ప్రతినిధివర్గాన్ని పంపే అవకాశం

హైద్రాబాదు, జనవరి 22

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అనాబ్-షాహి ద్రాక్షను విదేశాలకు ఎగుమతిచేసే అవకాశాలను పరిశీలించేందుకు చిన్నతరహా ద్రాక్ష తోటల పెంపకందార్లను విదేశాలకు పంపించే అవకాశం వున్నదని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు యిక్కడ సూచనప్రాయంగా తెలియచేశారు.

వచ్చేసు. మధ్యఆసియా దేశాలలో లభించని తీపరిహా ద్రాక్షను హైదరాబాద్‌లో పెద్దయెత్తున పెంచుతున్నాడు.

మంచి వాణ్యమైనవి అయినట్లయితే, మధ్య ఆసియాలో ఈ ద్రాక్ష రకానికి మంచిగిరాకీ వుంటుందని, ఇటీవల ఇరాన్ షాతో ఇక్కడకు వచ్చిన ఇరాన్ వ్యవసాయశాఖా మంత్రి తెలియచేశారని. ద్రాక్ష హోల్‌సేల్ సర్వేక్షణం, రిసెర్చ్ షాప్ వర్తమాన సమాచారాన్ని ప్రారంభిస్తూ శ్రీ తిమ్మారెడ్డి తెలియచేశారు.

ద్రాక్షను, ద్రాక్ష ఉత్పత్తులను నిల్వచేసేందుకు అవసరమయిన పరిశోధనలనిమిత్తం అన్ని విధాల సహాయం చేయడం జరుగుతుందని ఆయన హామీనిచ్చారు.

ఆంధ్ర ప్రదేశ్ ద్రాక్ష ఉత్పత్తిదారుల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మాల కొండారెడ్డి ప్రసంగిస్తూ, హైదరాబాద్‌లోను, పరిసర ప్రాంతాలలోను 30,000 టన్నుల ద్రాక్ష ఉత్పత్తి అవుతున్నదని అన్నారు. ఇందులో 4000 టన్నులు మాత్రమే యిక్కడ అమ్మడం జరుగుతుందని అన్నారు రాష్ట్రం బయట ద్రాక్షకు మార్కెటు కలిగించేందుకు సహాయం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. అవసరమైతే ఇక్కడ నాణ్యతా ప్రకారం ద్రాక్ష గ్రేడ్‌ను నిర్ణయించవలసిందిగా శ్రీ రెడ్డి ఉత్పత్తిదారులను కోరారు.

హంగరీ పరిశ్రమల మంత్రి ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, జనవరి 21

హంగరీ లోహ, యంత్ర పరికరాల పరిశ్రమలమంత్రి డాక్టర్ టి. హోర్థోవ్ భారత దేశంలో పర్యటించేందుకు నేడిక్కడికి చేరుకున్నారు.

పాలం విమానాశ్రయంలో ఆయన కు పరిశ్రమల అభివృద్ధి శాఖమంత్రి శ్రీ వక్రుద్దీన్ స్వాగతం చెప్పారు.

హర్యానా కాంగ్రెసు ఎం. ఎల్. ఎ. రాజీనామా

న్యూఢిల్లీ, జనవరి 22

హర్యానా కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ. శ్రీ రూప్‌లాల్ మెహతా ఈరోజు కాంగ్రెసు రాజీనామాచేసి సంయుక్త విధాయక్ దళ్‌లో చేరినట్లు విధాయక్ దళ్ నాయకుడు శ్రీ భగవత్ దయాళ్ శర్మ పేర్కొన్నారు.

శ్రీ మెహతా తన రాజీనామా గురించి కాంగ్రెసు అధ్యక్షునికి గవర్నర్‌కు టెలిగ్రామ్‌లు పంపినట్లు శ్రీ శర్మ తెలియజేశారు.

శ్రీ మెహతా రాజీనామాతో అసెంబ్లీలో విధాయక్ దళ్ పక్షం 41 మందికి పెరిగినట్లు శ్రీ శర్మ పేర్కొన్నారు.

జివ్‌కోవ్ రాజ్‌ఘాట్ సందర్శన

న్యూఢిల్లీ, జనవరి 22

బల్గేరియా ప్రధాని టోడార్ జివ్‌కోవ్ నేడు ఇక్కడికివచ్చిన తదుపరి రాజ్‌ఘాట్, శాంతివనం, విజయ్‌ఘాట్‌లకువెళ్ళి మహాత్మాగాంధీ, జవహర్‌లాల్‌నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రి సమాధులపై పుష్పమాలలు వుంచారు.

ఆయన రాజ్‌ఘాట్‌లో ఒక లేఖనొక్కను నాటారు.

ఆ మొక్క భారత-బల్గేరియాల మైత్రికీ, సహకారానికి చిహ్నమని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు. మొక్కవృక్షంగా పెరిగినట్లే రెండు దేశాలమధ్య మైత్రి, సహకారం బలీయంగా పెరగగలదన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

భారత్ - జెక్ వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, జనవరి 22

ఉభయదేశాల మధ్య ఈ సంవత్సరంలో రు. 80 లక్షలకు పైగా వ్యాపారానికి ఉద్దేశించిన వాణిజ్య ఒప్పందం పై భారత చెకోస్లొవేకియాలు నేడు సంతకాలు చేశాయి.

భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ, విదేశ వాణిజ్య విభాగ డైరెక్టర్ శ్రీ ఎస్. పి. జైన్ జెక్ విదేశ వాణిజ్య మంత్రిత్వశాఖ డైరెక్టర్ జనరల్ ఎల్. పెనెల్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు

తాజావార్త

రవీంద్రనాథ్ నిరశన విరమణ

హైద్రాబాదు, జనవరి 22

తెలంగాణా హక్కుల అమలుకై ఖమ్మం విద్యార్థి శ్రీ రవీంద్రనాథ్ 14రోజుల నుండి సాగిస్తున్న నిరవధిక నిరాహారదీక్ష విరమించినట్లు నేడు యిక్కడికి సమాచారం అందింది.

ఆందోళనను విరమించవలసిందిగా విద్యార్థులను కోరుతూ, రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు నేటిరాత్రి ఒక పత్రికా ప్రకటన గావించారు.

జెక్ కార్మికుని ఆత్మహనన యత్నం

ప్రాగ్, జనవరి 22

22 సంవత్సరాల వయస్సుగల కార్మికుడొకడు అర్ధరాత్రి తదుపరి ఆత్మహననం చేసుకొనడానికి ప్రయత్నించినట్లు ప్రాగ్ రేడియో నేడు తెలిపింది.

మిరోస్లావ్ మారింకాకు శరీరంలో 12 శాతం భాగంలో రెండవస్థాయి కాలినగాయాలు వున్నాయనీ, ఆయన పరిస్థితి బాగా వున్నదనీ ఆ రేడియో తెలిపింది.

విద్యార్థుల కోర్కెల పత్రం

జెకోస్లొవేకియా విద్యార్థి నాయకులు తమ కొత్తకోర్కెల పత్రాన్ని ప్రభుత్వానికి సమర్పించారు.

ఆత్మహనన యత్నం జరుపుకొని ఆదివారం నాడు మరణించిన జాన్‌పాలాచ్ అనే విద్యార్థి మృతదేహాన్ని, రాజధాని సమీపంలో జెకోస్లొవేకియా వీధుల సమాధుల మధ్య పూడ్చిపెట్టబడుతున్నట్లు ఆధికార వార్తా సంస్థ టెటికా గంభీరంగా తెలిపింది.

క్విలన్ కాల్పులపై దర్యాప్తుకు జడ్జీ నియామకం

తిరువనంతపురం, జనవరి 22

క్విలన్ చేయవలోని అంబల్‌లో సోమవారంనాడు పోలీసులు కాల్పులు జరపడానికి దారితీసిన పరిస్థితుల గురించి, పోలీసులదర్యాప్తు న్యాయసమ్మతమైనదో కాదో దర్యాప్తు జరపడానికి రిటైర్డు జిల్లా జడ్జీ శ్రీ జి. రామవన్‌ను కేరళ ప్రభుత్వం నియమించింది.

దర్యాప్తు కమిషన్ పట్టంక్రింద ఆయనను నియమించింది.

డిటన్ ఎస్టేటికి వ్యతిరేకంగా అంబల్ కళాశాల విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. జనవరి 18 నుండి కళాశాలను నిరవధికంగా మూసి వేశారు.

విద్యార్థి ఫెడరేషన్ మహాసభ వాయిదా

హైద్రాబాద్, జనవరి 22

జనవరి 24, 25, 26 తేదీలలో హైదరాబాద్‌లో జరుగవలసిన ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ 31వ మహాసభ వాయిదా వేయబడింది అని ఇదివరకే ప్రకటించబడింది. అయితే కొన్ని ప్రతినిధివర్గాలు హైదరాబాద్ బయలు దేరుతున్నట్లు సమాచారం అందుతున్నది. వారిని హైదరాబాద్ రావలదని కోరుతున్నాం. వారు వచ్చినట్లయితే ఏర్పాట్లు ఇబ్బందికర మౌతాయి.

మహాసభ తేదీలు తదుపరి ప్రకటించి నిర్వహించేరోపు పట్టణ, జిల్లా మహాసభలు జరపండి అని ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ సూర్యకారెడ్డి నేడొక పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

'విశాలాంధ్ర' సర్క్యులేషన్ పెంపుదలకు పిలుపు

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం తీర్మానం

విజయవాడ, జనవరి 22

విశాలాంధ్ర పత్రికకు యిప్పుడున్న సర్క్యులేషన్‌గాక అదనంగా కనీసం మరో 4 వేలు పెంచాలని ఇటీవల విజయవాడలో జరిగిన ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం నిర్ణయించింది.

ఇందుకొరకు ఫిబ్రవరి 15 నుంచి 21 వరకు విశాలాంధ్ర వారోత్సవం జరపాలని నిర్ణయించింది.

కార్యవర్గం ఆమోదించిన తీర్మానం యిలా వుంది

"పీడిత ప్రజలవాణి విశాలాంధ్ర. ఆంధ్రలో ఏమూల ఏ అన్యాయం జరిగినా ఎలుగెత్తి చాటే పత్రిక విశాలాంధ్ర. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను బహిరంగపరచి పోరాడే సాధనం విశాలాంధ్ర. వామపక్ష, ప్రజాతంత్ర ఐక్యత కొరకు కృషి చేసేది విశాలాంధ్ర. అలాంటి విశాలాంధ్ర పత్రిక సర్క్యులేషన్ పెంచడం, ఆంధ్రలో మూల మూలకు విశాలాంధ్రను తీసుకు వెళ్ళడం ఆంధ్రలో వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాల పెంపుదలకు ఎంతగానో తోడ్పడుతుంది కమ్యూనిస్టు ఉద్యమ అభివృద్ధికి, ఐక్యతకు తోడ్పడుతుంది

ఇంతటి రాజకీయ ప్రాధాన్యతగల విశాలాంధ్ర పత్రిక అమ్మకం విషయంలో పార్టీ సభ్యులు, శాఖలు తగినశ్రద్ధ చూపడంలేదు. రాష్ట్రంలో రెండువేలకు పైగానున్న పార్టీ శాఖలలో చాలా శాఖలు పత్రికకు చందాలు కట్టలేదు. ప్రతిపార్టీ శాఖ కనీసం ఒక విశాలాంధ్ర పత్రికను తెప్పించాలని ఏలూరులో జరిగిన ప్రదేశ్ పార్టీ మహాసభ నిర్ణయించింది కాని ఆ నిర్ణయాన్ని ఇంతవరకు అమలు పరచలేదు. ప్రస్తుతమున్న మూడువందలకు పైగానున్న ఏజన్సీలలో విశాలాంధ్ర అమ్మకం పెంచడానికి చందా డార్లను చేర్పించడానికి అవకాశాలు చాలా వున్నాయి. కొంతమంది ఏజంట్లు బాకీలు పేరుబెట్టి విశాలాంధ్ర సర్క్యులేషన్‌కు దెబ్బగొడుతున్నారు.

అందుచే రాష్ట్రం మొత్తం మీద చందా డార్లను చేర్పించడానికి, కొత్త ఏజన్సీలు ఏర్పాటు చేయడానికి, పాత ఏజంట్ల దగ్గరనుంచి బాకీలు వసూలుచేసి సర్క్యులేషన్ పెంచడానికి మొత్తం పార్టీ పూనుకొనవలసి యున్నది.

దీని కొరకు ఫిబ్రవరి 15 నుంచి 21 వరకు విశాలాంధ్ర వారోత్సవం జరపాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నిర్ణయించింది. ఈ వారంలో కనీసం వెయ్యిమంది చందాదార్లను చేర్పించటానికి కృషి చేయాలి. ఏజంట్లద్వారా కనీసం మూడువేలు అదనంగా అమ్మించడానికి పూనుకోవాలి. ఈ వారంలో విశాలాంధ్ర పత్రికకు చందాదార్లుగా చేరే ఒక్కొక్కరు దగ్గరనుండి సంవత్సరం చందా 44 రూ॥ బదులు 40 రూ॥ మాత్రమే వసూలుచేయాలని విశాలాంధ్ర మేనేజిమెంటు నిర్ణయం తీసుకున్నది.

ఈ వారోత్సవంయొక్క ప్రాధాన్యతను పార్టీసభ్యులు, శాఖలు, కమిటీలు గుర్తించి వెంటనే ఈ వారోత్సవ కార్యక్రమం తీసుకోవాలి.

కమ్యూనిస్టు పార్టీ శాఖవున్న ప్రతి గ్రామంలోను కనీసం ఒక చందాదారునిచేర్పించడానికి పూనుకోవాలి. బన్నూరవాణా సౌకర్యాలువున్న కేంద్ర గ్రామాలలో కొత్తగా విశాలాంధ్రకు ఏజన్సీలు ఏర్పాటు చేయాలి. ఇప్పటికే ఏజన్సీలున్నచోట్లఅమ్మకం పెంచాలి. రాష్ట్రంలో అవసరంగా కృషి చేసి అత్యధికంగా సర్క్యులేషన్ పెంచిన తాలూకా సమితులకు ప్రదేశ్ కార్యవర్గం మొదటి, రెండవ, మూడవ బహుమతులు ఇవ్వడానికి నిర్ణయించింది. తక్షణం కార్యక్రమం చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నది."

తెలంగాణాప్రాంత ప్రజల ప్రత్యేక సమస్యలు

ఆంధ్ర ప్రాంతం సానుభూతితో అర్థం చేసుకోవాలని, పోటీధోరణికూడదని విజ్ఞప్తి

తెలంగాణా ఆందోళనకు వ్యతిరేకంగా జనవరి 24 వ తేదీనుండి సమ్మెజరపాలని ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్శిటీలకు చెందిన కొంతమందివిద్యార్థులు పిలుపిచ్చారు.

హైద్రాబాద్‌లో పనిచేస్తున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన ప్రజలు కొంతమంది 'ఆంధ్రులు వెనక్కిపొండి' అని తెలంగాణా విద్యార్థులు చేసిన నినాదాలు చేయటం మంచిదా? అని ప్రశ్నిస్తారు.

ఈ ఆందోళనను విద్యార్థులు ఎందుకు ప్రారంభించారు. దానికి ప్రజల సానుభూతి ఎంత వున్నది? ఎవరికి వ్యతిరేకంగా ఈ ఆందోళన సాగుతున్నది అనే విషయాలను జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుంది.

ఆంధ్ర ప్రాంత ప్రజలు తెలంగాణా వచ్చినట్లయితే వెనుకబడిన తెలంగాణా అభివృద్ధిని అటంకపరుస్తారని, ఉద్యోగులలో వాళ్ళదే పైచేయిగా వుంటుందనే భయాన్ని ప్రజలలో రేకెత్తించి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలనే నినాదాన్ని 1965 వ సంవత్సరంలో డాక్టర్ చెన్నారెడ్డి, మెకానిటీ కాంగ్రెసువర్గం చేపట్టింది. ప్రత్యేక తెలంగాణా డిమాండ్ కొన్ని ఇతర పార్టీలు కూడ బలపరిచాయి.

కమ్యూనిస్టుపార్టీ మొదటినుండి 'విశాలాంధ్ర' ఏర్పాటు అవాలని డిమాండ్ చేస్తున్నది. శ్రీ బూర్గుల రామకృష్ణారావు నాయకత్వానవున్న కాంగ్రెసు వర్గంకూడ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు అవాలని గట్టిగా కోరింది.

ఈసందర్భంలో తెలంగాణా ప్రజలకు రక్షణకలిగించే "పెద్దమనుషుల ఒప్పందం" తెచ్చి ప్రాంతాలకుచెందిన కాంగ్రెసు నాయకులమధ్య, కాంగ్రెసుమంత్రులమధ్యజరిగింది. పెద్దమనుషుల ఒప్పందంలోని ప్రధాన అంశాలను రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలో చేర్చటం జరిగింది.

దీని ప్రకారం నాన్‌గెజిటెడ్ ఉద్యోగులలో తెలంగాణా ప్రాంత ప్రజలనే చేర్చుకోవాలి. తెలంగాణా వెనుకబాటుతనాన్ని, అదనపు ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని 2:1 నిష్పత్తిలో వ్యయం చేయాలని అంగీకరించారు.

ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడి 12 సంవత్సరాలైన తరువాత తెలంగాణాకు సంబంధించిన పెద్ద మొత్తాలను, పరిపాలన వ్యవహారాల కొరకు, మరో ప్రాంతంలోను ఖర్చుపెట్టినట్లు తేలింది. ఈ విధంగా ఖర్చుపెట్టిన తెలంగాణానిధులు రు.50-70కోట్లు వుండ్యన వుంటుంది. ఇంతపెద్ద మొత్తంలో నిధులు పేరుకుపోయివున్నప్పటికీ, ప్రభుత్వం పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం కొరకు పూనుకోవటం లేదు.

ఆంధ్ర ప్రాంతానికి చెందిన దాదాపు 5000 మంది తెలంగాణా ప్రజలకు కేటాయించిన ఉద్యోగాలలో పనిచేస్తున్నారు.

అర్హతలు కలిగిన తెలంగాణా అభ్యర్థులు లేకపోవటం వలన కొంతమంది ఆంధ్రులకు ఈ ఉద్యోగాలు యివ్వటం జరిగింది.

మరికొంతమందికి ఎటువంటి న్యాయమైన కారణాలు లేకుండా ఉద్యోగాలు యివ్వటం జరిగింది. పాల్వంచ వద్దగల ధర్మల్ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులో అనేకమంది ఆంధ్రులు ఉద్యోగాలు చేస్తున్నారు. స్థానిక యువకులు మాత్రం నిరుద్యోగాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ కారణం వలన తెలంగాణారక్షణలు అమలు జరిపాలనే ఆందోళన ఈ ప్రాంతంనుండి ప్రారంభమయింది.

తెలంగాణా అధికారుల సీనియారిటీ జాబితాలను తయారు చేయటంలోకూడ అనేక చిక్కులు వున్నాయి, అనేక లిటిగేషన్లు ఖరుగ పడినప్పటికి, వాటిని పరిష్కరించడ లేదు.

ఈ అన్నికారణాలు ప్రస్తుత అసంతృప్తికి దారితీసి. గత శాసనసభ సమావేశ కాలంలో ప్రతిబింబించాయి. లేవనెత్తిన ఈసమస్యలపై ప్రభుత్వం సరయిన సమాధానం యివ్వలేదు.

ధర్మల్ ప్రాజెక్టులో పనిచేస్తున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఉద్యోగులను తొలగిస్తూ ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది. స్వయం ప్రతిపత్తిగలసంస్థలకు తెలంగాణా రక్షణలు వర్తించవని తెలియజేస్తూ, హైకోర్టు ప్రభుత్వ ఉత్తర్వులు చెల్లనేరవని తీర్పు నిచ్చింది.

ఆర్థిక సంక్షోభంవలన నిరుద్యోగ సమస్య తీవ్రరూపంలో వున్నందువలన, తెలంగాణా రక్షణలను ఉల్లంఘించినందువలన, విద్యార్థులు, ప్రజలు ఈ ఆందోళనను ప్రారంభించారు.

అధికారదాహం కలిగిన కొంతమందితెలంగాణా కాంగ్రెస్‌నాయకులు ఈ అసంతృప్తి వినియోగించుకున్నారు. ప్రస్తుతం ఈ పరిస్థితిని ఉపయోగించుకునేందుకు ఈ కాంగ్రెస్‌నాయకులు ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని లేవనెత్తారు.

తెలంగాణారక్షణలు ఉల్లంఘించినందువలన ప్రజలలోవున్న కోపాన్ని, కొన్నిస్వార్థపరశక్తులు, కాంగ్రెసు శక్తులు ప్రత్యేక తెలంగాణారాష్ట్రం కావలెననే నినాదంతో వినియోగించుకుంటున్నారు. తమగ్రూపు ఉపయోగం కొరకు శ్రీయుతులు వెంగళరావు, చొక్కారావు, డాక్టర్ చెన్నారెడ్డి, యస్. రామచంద్రారెడ్డి ఈ ఆందోళన వెనుకవున్నారు.

తెలంగాణా రక్షణలు అమలుపరచాలని కోరుతూ, ఉస్మానియా యూనివర్శిటీ స్టూడెంట్స్‌యూనియన్ మెజారిటీసభ్యులు ఒక తీర్మానాన్ని ఆమోదించారు. అయితే ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లిఖార్జునరావు నాయకత్వానగల మైనారిటీ సభ్యులు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుచేయాలని కోరుతూ వేరే కార్యావరణకమిటీని ఏర్పాటుచేశారు. జనసంఘ్ అధ్వర్యానగల విద్యార్థి పరిషత్ పతినిధి శ్రీ మల్లిఖార్జునరావు. ప్రత్యేక తెలంగాణా నినాదానికి పూర్తిగా తానూ వ్యతిరేకమని జనసంఘ్ ప్రకటించుకున్నప్పటికీ, వారి ప్రతినిధి అయిన మల్లిఖార్జునరావు ప్రత్యేక నినాదాన్ని లేవనెత్తారు.

తెలంగాణా రక్షణలను అమలుపరచాలని కోరుతూ కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీ, యస్. యస్. పి, సోషలిస్ట్ నాయకులు ఒక ప్రకటన కూడ చేశారు. అయితే ప్రస్తుత ఆందోళన ఆంధ్ర వ్యతిరేకమైనదిగా మారరాదని కూడా వారు ప్రసంగించిన బహిరంగ సభలలో పేర్కొన్నారు.

ఆందోళన వత్తిడివలన ముఖ్యమంత్రి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

అన్ని వివాద సమస్యలపై అఖిలపక్ష సమావేశం కొన్ని నిర్ణయాలను చేసింది. ఈ నిర్ణయాలన్నింటిని పూర్తిగా అమలుపరుచబడుతున్నాయా? లేదా? అనే విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించటం, భావసామైక్యతను పెంపొందింపచేయటం అందరి బాధ్యత.

అఖిలపక్ష నిర్ణయాల ప్రకటనపై బ్రహ్మానందరావులాంటి నాయకులు సంతకాలు కూడ చేశారు. అయితే ఈ నాయకులు తమ ప్రజల వద్దకుపోయి, ఈనిర్ణయాలు తనకు సంతృప్తి కలిగించకపోయినా అందరూ చేస్తున్నందువలన తాముకూడా సంతకం చేయవలసి వచ్చిందని చెపుతున్నట్లు పుకార్లువున్నాయి.

ఒప్పందం జరిగినతరువాత, అధికారంపైన ప్రత్యేకతెలంగాణాపైన వ్యామోహంకల కొంతమంది మరికొంతమంది స్వార్థపరులలో కలసి. ప్రజలలోఒప్పందం అమలు విషయమై అనేక అనుమానాలను రేకెత్తించి ప్రస్తుతవిద్యార్థుల ఆందోళనను సాగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఆందోళన సందర్భంలో ప్రత్యేక తెలంగాణా వాదుల ప్రవర్తనను చూసిన హైద్రాబాద్‌లోని ఆంధ్ర ప్రాంత ప్రజలు బాధ పడుతున్నారు. తెలంగాణా ప్రాంతం వారికి రిజర్వు చేయబడిన ఉద్యోగాలలో పనిచేస్తున్న 6000 మంది బదిలీ చేయటంవలన వారిలో కలిగే భావాలను తెలంగాణా వ్యతిరేక ఆందోళనను పురికొల్పేందుకు భవిష్యత్తులో ఉపయోగించుకోవచ్చు.

ప్రజలు బలపరిచిన తెలంగాణా విద్యార్థుల ఆందోళన, ప్రభుత్వం తమకు చేసిన అన్యాయాలకు వ్యతిరేకమైనది మాత్రమే. ఈ ఆందోళన ఆంధ్ర ప్రజల వ్యతిరేకమైనదికాదు. తమగ్రూపు ప్రయోజనం కొరకు కాంగ్రెసుపార్టీలోనిమైనరిటీవర్గం. ప్రాంతీయ అభిమానాలను రేకెత్తించేందుకు ప్రయత్నించటం ద్వారా ప్రత్యేక తెలంగాణాకు అవసరమైన సన్నాహాలు చేస్తున్నారు. జనసంఘ్ బహిరంగ ప్రకటనలు, వారి విద్యార్థుల ఆచరణ చూస్తే తమ పలుకుబడిని విస్తృతపరుచుకునేందుకు వారు అవలంభిస్తున్న అవకాశవాద ధోరణిని బయటపడుతుంది.

ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళనలో రెండు ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా తెలంగాణా ప్రజలకు ప్రస్తుతం జరిగిన అన్యాయంతీరిగి జరగకుండా రెండుప్రాంతాల జాగ్రత్త వహించవలసి వుండటం అవసరం.

తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర వాదులను ఏకాకులను చేయటంద్వారా, భావసామైక్యతను సాధించగలుగుతాం.

ఆంధ్రప్రదేశ్ ప్రజలు అశేష త్యాగాలను దీర్ఘ పోరాటాన్ని సాగించడంద్వారా ఆంధ్ర ప్రదేశ్‌ను ఏర్పాటుచేయగలిగారు. తెలంగాణా ప్రజలలో నమ్మకం కలిగించటంద్వారా యిప్పుడు భావసామైక్యతను సాధించవలసి వున్నది.

—శ్రీ కె.యల్. మహేంద్ర

యుగోస్లావియా సర్వ సైన్యాధికారి భారత్‌ఆగమనం

న్యూఢిల్లీ, జనవరి 22

యుగోస్లావియా సర్వసైన్యాధికారి కర్నల్ జెనరల్ మిలోష్ సుమోన్జా భారత్‌లో 10 రోజుల పర్యటనకు నేడిక్కడికి వచ్చారు.

భారత సర్వసైన్యాధిపతి జెనరల్ కుమారమంగళంఆయనకుస్వాగతంయిచ్చారు.

సుమోన్జా ఢిల్లీకి రాగానే రాజఘాట్, వతవన్, విజయఘాట్‌లలో పూలమాలలు వేశారు.

తర్వాత ఆయన జనరల్ కుమారమంగళాన్ని కలుసుకున్నారు.

ఆయన తన పర్యటన సందర్భంగా బెంగుళూరు, ఆగ్రా, పాటియాలా, డెహ్రాడూన్‌లలో రక్షణ సంస్థలను సందర్శిస్తారు. జనవరి 28న ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ ఉత్సవ సైనిక పరేడ్‌నాన్ని కూడా తిలకిస్తారు.

ఫిబ్రవరి 1 న ఆయన స్వదేశం వెళ్ళేందుకు ముందు రక్షణమంత్రి స్వరణ్‌సింగ్‌ను కూడా కలుసుకుంటారు.

నిక్సన్ చే అధ్యక్షబాధ్యతల నిర్వహణ ప్రారంభం

వాషింగ్‌టన్, జనవరి 21

అమెరికా 37 వ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారంచేస్తూ రిపబ్లికన్ అధ్యక్షులు రిచర్డ్ నిక్సన్ నేడుదయం 7 గంటల నుంచి అధ్యక్ష బాధ్యతల నిర్వాహణ ప్రారంభించారు.

అంతర్జాతీయ పరిస్థితి గురించి పరిశీలించటానికి మొదట ఆయన జాతీయ భద్రతా మండలిని సమావేశ పర్చారు.

ఆ తర్వాత అమెరికా సర్వసైన్యాధిపతి జనరల్ సీంర్‌తో మంతనాలు జరిపారు. బహుశా వియత్నాం యుద్ధ వ్యవహారాల గురించి, పశ్చిమాసియా ఉద్రిక్తత గురించి సంప్రదింపులు జరిగి వుంటాయని భావిస్తున్నారు.

వియత్నాం శాంతి సంభాషణలలో అమెరికా ప్రతినిధివర్గం అవలంబించవలసిన వ్యూహం గురించి భద్రతా మండలిలో సంప్రదింపులు జరిగాయి.

తాష్కెంట్ సరళిలో విభేదాల పరిష్కారం

పాకిస్తాన్ కృషిచేయగలదని అయూబ్ సందేశం

రావల్పిండి, జనవరి 21

తాష్కెంట్ ఒప్పంద సరళిలో సమస్యల పరిష్కారానికి పాకిస్తాన్‌శాయశక్తులా కృషిచేయగలదని పాక్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్, భారత ప్రధాని ఇందిరాగాంధికి పంపిన సందేశంలో తెలియజేశారు.

తాష్కెంటు ఒప్పందం వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 13 న ఇందిరాగాంధి పంపిన సందేశానికి ఇది ప్రతి సందేశం. ఈ సందేశంలో అయూబ్‌ఖాన్ ఇలా అన్నారు:

"మూడేండ్ల క్రితం మన ఉభయదేశాలకు తాష్కెంట్ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం సోవియట్ గౌరవ ఫలితంగానే సాధ్యమైంది. ఉభయదేశాల మధ్య మిగిలి ఉన్న సమస్యలను తాష్కెంటు సరళిలో పరిష్కరించుకోవచ్చు. ఇందుకు తనవంతు బాధ్యతను పాకిస్తాన్ నిర్వహిస్తుంది."

పాక్ విదేశాంగమంత్రి ప్రకటన

కరాచీ, జనవరి 21

పాక్ విదేశాంగమంత్రి అర్జత్ హుస్సేన్ కామన్వెల్త్ సభ నుండి స్వదేశానికి వచ్చిన వెంటనే కరాచీలో మాట్లాడుతూ, కాశ్మీర్ సమస్యను భద్రతా సమితిలో తిరిగి పాకిస్తాన్ ప్రస్తావించగల దన్నారు.

ఎన్నిసార్లు ప్రయత్నించినా కాశ్మీర్‌పై ప్రయోజనకరమైన తర్పులకు భారత్ సిద్ధంగా లేదని శ్రీ హుస్సేన్ అన్నారు.

తెన్నేటి సత్యనారాయణ మృతి

రాజమండ్రి, జనవరి 21

రాజమండ్రికి చెందిన వృద్ధ కాంగ్రెసువాది శ్రీ తెన్నేటి సత్యనారాయణ తన 88 వ ఏట నేడు ఇక్కడ పరిపోయారు.

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యదర్శిగాను, తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడుగాను ఆయన పనిచేశారు.

కరువు ప్రాంతాల్లో శిస్తు వసూళ్లకు ప్రతిఘటన

ప్రదేశ్ రైతుసంఘ అధ్యక్ష కార్యదర్శుల విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 21

కరువుకు గురైన ప్రాంతాల్లో రివెన్యూ శిస్తు, తక్కావీ తదితర అప్పుల వసూళ్ళకు పూనుకుంటే ప్రతిఘటించవలసిందిగా రైతాంగానికి ప్రదేశ్ రైతు సంఘ అధ్యక్షులు శ్రీ పి. వి. కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ అయల్ల రామభద్రారెడ్డి విజ్ఞప్తిచేస్తూ యీ క్రింది ప్రకటన చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని విస్తారప్రాంతాలలో యీ సంవత్సరం ఎన్నడూ ఎరుగని దారుణ పరిస్థితి ఏర్పడటం, పంటలు పాడైపోవటం ప్రభుత్వానికి తెలియనిదికాదు. సెప్టెంబరు తరువాత పక్ష వర్షాలవల్ల కొద్ది ప్రాంతాలలో మినహా, ఎక్కువ ప్రాంతాల పరిస్థితిలో మార్పులేదన్న విషయం ప్రభుత్వానికి తెలిసినదే. కాని అవరణ మాత్రం దీనికి పూర్తి విరుద్ధంగా వుంది.

నల్లగొండ, వరంగల్, కరీంనగర్‌జిల్లాలందు మెదక్‌జిల్లాలోని సిద్దిపేట, గజ్వేలు తాలూకాలలోగల వ్యవసాయ బావుల్లో ప్రస్తుతం నీరులేదు. ఎక్కడైనా బావుల్లో కొద్దిపాటి నీరుంటే, ఎకరం, రెండు ఎకరాల్లో మాత్రం సాగు చేయబడింది. పంట చేతికి వచ్చే వరకు ఆయా బావుల్లో నీరు వుంటుందనే నమ్మకంలేదు.

అక్కడక్కడ కొద్దిపాటి వ్యవసాయం సాగిస్తున్న ధనిక, మధ్యతరగతి రైతాంగానికి వ్యవసాయ పెట్టుబడులకు మామూలుగా దొరికేఅప్పులుకూడ దొరకటలేదు. వ్యవసాయ పనులు పూర్తిగా స్తంభించిపోవటవల్ల వ్యవసాయ కార్మికులు నిరుద్యోగంతో సతమతులుంటున్నారు. గ్రామాలనుండి వ్యవసాయ కార్మికకుటుంబాల వలసలు ప్రారంభమయాయి.

జనవరి 5 న రెవిన్యూ మంత్రి దేవరకొండ తాలూకా చింతపల్లి పంచాయతీ సమితికి రాగా, సుమారు 1000 మంది రైతులు రెవిన్యూ శిస్తు మాఫీ చెయ్యాలని కోరుతూ మెమొరాండం యిచ్చారు

ఇటీవల ప్రభుత్వం శిస్తు తెమ్మని యిస్తూ ప్రకటన చేసినా, కరువుకు గురైన తాలూకాలలోని రైతాంగానికైనా శిస్తు మాఫీ లభించలేదు. ఇప్పటికీ రెవిన్యూ శిస్తు, తదితరనాకీలు జబర్దస్తీగా వసూలుచేస్తున్నారు.

ప్రభుత్వం వెంటనే యీ క్రింద తర్పులు అమలు పరచాలి :

"కరువు ప్రాంతాలన్నింటా వెంటనే శిస్తు రిమిషన్ ప్రకటించాలి. తక్కావీ బకాయిలు, సహకారసంఘాల అప్పుల వసూళ్ల ఆపివెయ్యాలి.

కరువు ప్రాంతాలలో చౌకడిపోలు పెట్టి తిండిగింజలు సరిపడమైన ధరలకు సరఫరా చెయ్యాలి.

కరువునివారణ పనులకు ఎక్కువ మొత్తాలు కేటాయించాలి. పనులు లేనివారందరికి పనులు కల్పించాలి.

రిగ్గులద్వారా మంచినీటి బావులకు, వ్యవసాయ బావులకు బోర్డు వేయించాలి. ప్రతి సమితికి కనీసం రెండురిగ్గులు సరఫరా చేయాలి.

పశుగ్రాసం సరఫరా చేయాలి.

కేరళ ప్రభుత్వాన్ని కూలద్రోసేయత్నం

త్వరలో 'విముక్తి ఉద్యమం' ప్రారంభించేందుకు కాంగ్రెస్ సన్నాహాలు

పాల్ఘాట్, జనవరి 22

కేరళలో ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు "ద్వితీయవిముక్తి ఉద్యమాన్ని అతిత్వరలో" ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని కేరళప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు శ్రీ టి. ఒ. బావా చెప్పారు.

శ్రీ బావా మొన్న సోమవారం నాడు యిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ "పట్టానికి సిద్ధులైనపౌరులు, సక్రమంగా ఆలోచించే ప్రజలందరూ ఈ అభిప్రాయాన్ని అమోదించారు. ఈపోరాటానికి వారు సర్వ సహాయం అందించి బలపరుస్తారు" అని అన్నారు.

"ప్రజల కష్టాలు వరాకాష్ఠకు చేరినదృష్ట్యా గత 20 మాసాలుగా కొనసాగుతున్న ఐక్య సంఘటన మంత్రివర్గాన్ని ఇక నెలరోజుమాత్రం సహించరాదనీ" రాష్ట్రప్రజలు అభిప్రాయపడుతున్నట్లు ఆయన చెప్పారు.

పాలక పార్టీలు తమ ఎన్నికల వాగ్దానాల నన్నింటినీ గాలికి వదలి వేశాయని ఆరోపించారు.

1957 లో జరిగిన ద్వితీయ సార్వత్రిక ఎన్నికలలో కేరళలో ఏర్పడిన తొలి కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని కూలద్రోయడానికి విముక్తి ఉద్యమం చేపడితే కాంగ్రెస తదితర అభివృద్ధినిరోధక వర్గాలు అతిహేయమైన పద్ధతులకు పూనుకోవడం సర్వవిదితమే.

అత్యంత ధైర్య సాహసులైన పిల్లలకు అవార్డులు

న్యూఢిల్లీ, జనవరి 22

అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించిన వారికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పతకాలు సర్టిఫికెట్లు బహూకరించారు.

వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన 8 మంది పిల్లలకు బహుమతులు లభించాయి.

వీరిలో పశ్చిమబెంగాల్ నుంచి వచ్చిన ముగ్గురికి 1968 సంవత్సరపు జాతీయ అవార్డులు లభించాయి.

కేరళకు చెందిన కుట్టనన్ మరణానంతరం ఈ అవార్డు లభిస్తున్నది.

అన్నాదురై ఆరోగ్యం పట్ల సంతృప్తి

అమెరికన్ డాక్టర్ మిల్లర్ ప్రకటన

మద్రాసు, జనవరి 22

కాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో చికిత్స పొందుతున్న మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై ఆరోగ్యంపట్ల ఆందోళనచెందనవసరం లేదని ప్రముఖ అమెరికా సర్జన్ డాక్టర్ మిల్లర్ తెలియచేశారు.

తమిళనాడు ప్రభుత్వం ఏర్పాటుచేసిన డాక్టర్లతో సంప్రదించిన అనంతరం మిల్లర్ పై విధంగా తెలియచేశారు. మిల్లర్ ఈరోజు ఉదయం అమెరికానుండి ఇక్కడకు వచ్చారు.

బొంబాయి జనవరి 21

నెలకంటుకు 2,50,000 కూడికలు, తీసివేతలు చేయగల ఎలక్ట్రానిక్ కంప్యూటర్‌ను తదుపరి ఆయన ఆస్పత్రిలో చేరాక. అదున వయస్సు 50 సంవత్సరాలు.

కాలు ప్రమాదం తదుపరి ఆయన ఆరోగ్యం మెరుగుపడుతున్నది అయితేగత రాత్రి తీవ్రంగా గుండె పోటువచ్చింది. డాక్టర్ల ప్రయత్నాలు విఫలమైనవి. ఆయనకు కాలు ప్రమాదంలో పుర్రె పగిలింది. రెండు శస్త్ర చికిత్సలు జరిగాయి.

జీప్ ప్రమాదంలో జనసంఘ్ అభ్యర్థి మృతి

మోహ, జనవరి 22

పంజాబ్ శాసనసభ మధ్యంతర ఎన్నికల్లో పోటీ చేస్తున్న జనసంఘ్ అభ్యర్థి శ్రీ రామ్‌లాల్, లంబవద్ద నిన్న జరిగిన జీపు ప్రమాదంలో మరణించారు.

కాలువ దాటుతున్నప్పుడు రామ్ లాల్ ప్రయాణంచేస్తున్న కారు తల్లకిందులుగా పడిపోవటంవలన ఆయన అక్కడి కక్కడే మరణించారు.

జీపులో వున్న మరో 5 గురికి తీవ్రమైన గాయాలు తగిలాయి. శ్రీ రామ్‌లాల్ పిరోక్ పూర్‌జిల్లాలోని లంబ రిజర్వ్ నియోజకవర్గం నుండి పోటీచేసేందుకు నామినేషన్ దాఖలు చేశారు.

బెల్జియం ఉపప్రధాని మరణం

లీజె, (బెల్జియం) జనవరి 22

బెల్జియం ఉప ప్రధాని జోసెఫ్ మెర్‌లోట్ గత రాత్రి గుండెపోటు వలన ఆస్పత్రిలో మరణించారు. జనవరి 9 న కారు ప్రమాదం తదుపరి ఆయన ఆస్పత్రిలో చేరారు. ఆయన వయస్సు 50 సంవత్సరాలు.

కారు ప్రమాదం తదుపరి ఆయన ఆరోగ్యం మెరుగుపడుతున్నది అయితేగత రాత్రి తీవ్రంగా గుండె పోటువచ్చింది. డాక్టర్ల ప్రయత్నాలు విఫలమైనవి.

వరంగల్లో ఉద్యమం ఫిబ్రవరి 28 వరకు వాయిదా

వరంగల్, జనవరి 22

తెలంగాణా ఆందోళనోద్యమాన్ని తాత్కాలికంగా ఒక నెలపాటు వాయిదా వేస్తూ వరంగల్‌లోని, తెలంగాణా రక్షణ కార్యాచరణ కమిటీ నిన్న సమావేశమై తీర్మానించింది. నిరాహార దీక్షలు మున్నగు ఆందోళనా స్వరూపాలన్నింటినీ నిలుపుదల చేస్తూ ప్రకటించింది.

తెలంగాణా రక్షణ కమిటీ వరంగల్‌శాఖ కాసనసభ్యుడు శ్రీ టి. పురుషోత్తమరావు అధ్యక్షతన నిన్న యిక్కడ సమావేశమై పై తీర్మానం చేసింది.

ఈ నెల 10 వ తేదీన ముఖ్యమంత్రి గృహంలో సమావేశం జరిపిన అఖిలపక్ష నాయకులు తెలంగాణా రక్షణ, మిగులు నిధులు, ఉపాధులు, ముల్కీసమస్యల గురించి ఏకగ్రీవంగా చేసిన నిర్ణయం పూర్తి సంతృప్తిని యివ్వలేక పోయినప్పటికీ, ఆ తీర్మానాన్ని గౌరవిస్తూ ఆందోళనోద్యమాన్ని తాత్కాలికంగా ఫిబ్రవరి నెల 28వ తేదీవరకు వాయిదా వేస్తూన్నట్లు ప్రకటించింది.

భవిష్యత్‌లో నిరాహారదీక్ష చేస్తున్న శ్రీ రవీంద్రనాథ్, పాల్వంచలో నిరాహారదీక్ష సాగిస్తున్న శ్రీ కృష్ణమూర్తి ప్రభృతులు తమ దీక్షలను విరమించాలని విజ్ఞప్తి చేసింది.

అఖిలపక్ష నాయకుల సమావేశం ముఖ్యమంత్రి హామీ యిచ్చిన తెలంగాణా రక్షణ అమలు గురించి కార్యక్రమం రూపొందించేందుకు ఈ కార్యావరణ కమిటీ మరో వారంలో తిరిగి సమావేశం జరపాలని నిశ్చయించింది.

నిరశన దీక్షల విరమణ

కార్యావరణ సమితి పిలుపు ననుసరించి మొన్నటినుండి నిరాహారదీక్షను ప్రారంభించిన శ్రీయుతులు వావిలాల రామమోగిలి, గారంట్ల మోగిలి, సి. హెచ్. సిద్ధినారాయణ, నర్రా మురహరి, ముదిరోజి అశోక్‌కుమార్, బి. సుశీల ప్రభృతులు సమితి సభ్యుల సమక్షంలో శ్రీ పురుషోత్తమరావు యిచ్చిన పండ్లరసం సేవించి నిన్న తమ దీక్షను విరమించారు.

అయినప్పటికీ విద్యార్థులుమాత్రం వంతులవారీగా నిరాహారదీక్షలు కొనసాగిస్తున్నారు. ప్రాచ్యభాషా కళాశాలకుచెందిన టి. విద్యాసాగర్, యం. రమణయ్య. ఆర్ట్సు కళాశాలకు సంబంధించిన శ్రీయుతులు బి. సుధాకర్‌రావు యం. శంకర్, పి. సుదాకర్‌లు నిరాహారదీక్షవిరమించగా వారిస్థానంలో మరో ఆర్టు విరమణం ప్రారంభించారు.

చీపురుకట్ట వేలం నిలుపుకై కోర్

విగ్గు ఫ్యాక్టరీ కార్మికుల దుస్థితి

అంబత్తూరు ఫ్యాక్టరీ కార్మికులతో సమానంగా సౌకర్యాలకై ఆందోళన

తిరుపతి, జనవరి 21

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యాన తిరుపతిలో నిర్వహింపబడుతున్న విగ్ ఫ్యాక్టరీలోని కార్మికుల స్థితిగతులు అధ్వాన్నంగా వున్నవి. కేవలం మస్తరు కార్మికులుగానే వారిని ఎంచుకున్నారు. స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ అంబత్తూరులో నిర్వహిస్తున్న విగ్గు ఫ్యాక్టరీ కార్మికులకు కలుగ చేస్తున్న సదుపాయాలు తమకూడా కలుగచేయాలని ఇచ్చట కార్మికులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నారు.

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వారిచే నిర్వహింపబడుతున్న ఒక విగ్ ఫ్యాక్టరీ (శోభాలు శుభం చేయునది) తిరుపతిలో సంవత్సరం పైగా పని చేస్తున్నది. ఇందులో 75 మంది స్త్రీ కార్మికులు, 75 మంది పురుష కార్మికులు పనిచేస్తున్నారు. సంవత్సరం పైబడి పని చేస్తున్నప్పటికి వీరందరు మస్తరు పనివారుగానే పరిగణింపబడుతున్నారు.

స్త్రీ కార్మికులకి దినానికి రూ. 1.85 పైసలు, పురుష కార్మికులకి రూ. 2 50 పైసలు కూలి యివ్వబడుతున్నది. వారానికి ఒకదఫా కూలి యిస్తూ కార్మికుల సర్వీసు లెక్కలో నికి రాకుండా మేనేజిమెంటు కార్మికులను మోసగిస్తున్నది. స్త్రీలచేత అదివారములు, రాత్రులు పనిచేయిస్తారు అదనపు కూలి యిచ్చేదిలేదు

అంబత్తూరు, పళనిలో స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యాన నడుపబడుతున్న విగ్ ఫ్యాక్టరీలలో కార్మికులకు ఇస్తున్నట్లు సంవత్సరమునకు రెండు జతల డ్రస్సులు, గాలి, నెత్తికు ఒకటవలు ఉతనబ్బులు గాని, క్యాంటిన్ సౌకర్యంగాని, పొంగల్ వగైరా వందుగుల అడ్వాన్సులుగాని తమకు యీ మేనేజిమెంటుయిచ్చేది లేదని ఆ కార్మికులు పత్రికలవారికి తెలియజేశారు.

డ్యూటీలమీద ఏవిధమైన ప్రమాదాలకు గురి అయిన వారికి సహితము వీరు ఏవిధమైన సహకారము చేసేదిలేదని కార్మికులు చెబుతున్నారు. రెండునెలల క్రితం శ్రీ దస్తగిరి అనేకార్మికుడు డ్యూటీచేస్తూవుండగా వ్యాగన్ మీద పడి అతడు ప్రమాదానికి లోనైనాడని అతనికి తగిన వైద్య సౌకర్యం కల్గించక మేనేజిమెంటు నిర్లక్ష్యంగా వ్యవహరించి నందున అతని స్థితి శోచనీయం - ప్రమాదకరంగా వున్నదని కార్మికులు తెలియజేశారు.

తిరుపతి విగ్ ఫ్యాక్టరీ కార్మికులు ప్రస్తుతం అంబత్తూరు విగ్ ఫ్యాక్టరీలో ఇస్తున్నట్లు స్త్రీ కి నెల 1 కి 90/- పురుషునికి నెలకు రు. 135/- ల జీతముగా ఇమ్మని కోరుతున్నారు.

సంవత్సరము నుంచి పని చేస్తున్నవారిని వెంటనే పర్మనెంటు చేయమని, క్యాంటిన్ వసతి కలిగించమని, సంవత్సరమునకు రెండు జతల డ్రస్సు, నెల 1 కి ఒకసోపు, ఒక టవలు యిస్తామని అదనపు పనికి అదనపు జీతము యిస్తామని సంవత్సరమునకు రూ 5 లక్షలు లాభము వస్తున్నది గనుక బోనసు యిస్తామని తెలుపుట తదితర దట్టవకారం సంక్రమించే సౌకర్యములు కలిగించమని కూడా కోరుతున్నారు.

తాళ్లూరు సమితి బడ్జెటు ఆమోదం

తాళ్ళూరు, జనవరి 21

గుంటూరుజిల్లా త్యాళ్ళూరు సమితి 1969-70 అంచనాల బడ్జెట్టు, 1968-69 సవరణ బడ్జెట్టు సమితి అధ్యక్షుడు శ్రీసూతల పాటి హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదింపబడింది

ఇన్‌ఛార్జి వి. డి. ఓ. శ్రీ పి. పాపిరెడ్డి బడ్జెటును ప్రవేశపెట్టారు

1968 సవరణ బడ్జెట్టుకింద ప్రారంభ నిల్వ రు. 1,89 883, జమలు రు. 1,59,840, ఖర్చు 16 23,480, తుది నిల్వ 32 4.743 చూపబడ్డాయి.

1969-70 అంచనాల బడ్జెట్ నందు ప్రారంభనిల్వ రు. 8 24,743, జమలు రు. 16.76 000. ఖర్చులు రు. 16.46, 680, తుది నిల్వ రు 8, 55,233 లు చూపబడ్డాయి,

అంచనాల బడ్జెట్ నుండి వైద్యం, ప్రజారోగ్యానికి రు. 142.400 సాంఘిక సంక్షేమానికి రు. 13 3080, ప్రాథమిక విద్యకు రు. 4,72,000, ప్రాథమిక పాఠశాలల భవనాల నిర్మాణానికి రు. 51,000, వ్యవసాయ అప్పులకు రు. 1 50,000, సమితి జనరల్ నిధినుండి వివిధ పద్దులకు రు. 1.38,680, వ్యవసాయం. పశు పోషణకు రు. 70,700. రహదారులకై రు. 41,000, స్త్రీ శిశు సంక్షేమానికి రు. 11,400 కేటాయింపులు జరిగాయి.

ఈ సమావేశంలో గాంధీ శతజయంత్యుత్సవ ప్రాముఖ్యత గురించి జానన సమ్యులు శ్రీ నాలాల గోపాలకృష్ణయ్య సూచించిన అనంతరం సమితి వి. ఎల్. డబ్లుగా పని చేసిన శ్రీ కె ఎల్. కాంతారావు అకాల మృతికి సంతాపాన్ని తెలిపారు.

ఢిల్లీకి బ్రిటిష్ కౌన్సిల్లు రాక

న్యూఢిల్లీ, జనవరి 21

భారత దినపత్రికా దినోత్సవాలలో పాల్గొనేందుకు భారత ప్రభుత్వ అతిథులుగా నేటి ఉదయం బ్రిటిష్ కౌన్సిలర్లు చెందిన ముగ్గురు సభ్యులు యిక్కడికి వచ్చారు,

విజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో కోదండరామ నాట్యాలయ ఆధ్వర్యాన ఇటీవల నాట్య ప్రదర్శన ఇచ్చిన కుమారి జమునారాణి, శ్రీ సుబ్బారావుగారలు

బందరు పంచాయతీ సమితి బడ్జెట్ సమావేశం

బందరు, జనవరి 21

బందరు పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశం ఈ నెల 17 వ తేదీన సమితి అధ్యక్షులు శ్రీ వి. వి. నందగోపాలరావు అధ్యక్షతన జరిగింది

1968 69 సవరణ బడ్జెట్టు 69-70 సంవత్సరం బడ్జెటు అంచనాలను గురించి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ కె. వి. గురువాచార్యులు వివరించగా ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి

సవరణ బడ్జెట్ క్రింద ఆదాయం రు 21 69 600. ఖర్చు రు. 13,01,200, బడ్జెటు అంచనాల క్రింద ఆదాయం రు. 13,50,6 , ఖర్చు రు. 18,97,500 లు చూపబడింది.

వ్యవసాయానికి రు. 23.000, రహదారులకు రు. 28,8,600. ప్రజారోగ్యానికై రు 4 2 800 విద్యకు రు. 7.71 600 లు అభివృద్ధి పద్దుల కింద ఖర్చుపెట్టి అభివృద్ధి సాధనకై తీర్మానించారు.

సమితి సభ్యులు శ్రీయుతులు మెట్లవీరయ్య తదుపుల హనుమంతరావు, టి. నాగభూషణరావులు బడ్జెటు చర్చల్లో పాల్గొన్నారు.

కందుకూరులో పూర్వ విద్యార్థిసంఘం ప్రారంభోత్సవం

కందుకూరు, జనవరి 21

నెల్లూరు జిల్లా, కందుకూరు జిల్లా పరిషత్ హయ్యర్ సెకండరీ స్కూలు పూర్వ విద్యార్థి సంఘం ప్రారంభోత్సవం ఈ నెల 11 వ తేదీన రిజినల్ ఆఫీసర్ చే జరుపబడినది.

ఈ సందర్భంగా ఆటలు, నాటికలు, ఏకపాత్రాభినయం పోటీలు నిర్వహింపబడ్డాయి.

నాటిక పోటీలో ఉత్తమ నాటికగా కుమార్ ఆర్ట్ ప్రొడక్షన్స్ కందుకూరు, పొట్టిలివారు కలసి సమర్పించిన "చీకటి కోణాలు" ఎన్నికయింది.

ఉత్తమ నటులుగా 'చీకటి కోణాలు' లోని పాత్రధారి శ్రీ కృష్ణమూర్తి, ఏకపాత్రాభినయం పోటీలో అల్లూరి సీతారామరాజు పాత్రధారి శ్రీ జి దాలయ్య (కొండముడుసు పాలెం)లు ఎన్నికయ్యారు.

చెరుకుడు పోటీలో విన్నర్సుగా నేతాజీ టీమ్ (నందనవనం), రన్నర్సుగా స్వతంత్ర యూత్ పార్టీ (కందుకూరు), బ్యాడ్మింటన్ విన్నర్సుగా అల్‌టాప్ ఫైవ్స్ (కందుకూరు) రన్నర్సుగా దాల్ బాడ్మింటన్ అసోసియేషన్ (టంగుటూరు), వాలీబాల్ విన్నర్సుగా స్వతంత్ర యూత్‌పార్టీ (కందుకూరు), రన్నర్సుగాయంగ్‌బాయిస్(కందుకూరు) గెలుపొందారు.

ఈ పోటీలలో విజేతలకు ఈ నెల 18 వ తేదీన డా. ఏ. వై. కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ ఎస్. వి. దుర్జంగరాయశర్మ బహుమతి ప్రదానం చేశారు.

1969 మార్చిలో జరుగబోవు 7 వ పారంపరిక్షలలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైనవిద్యార్థి లేక విద్యార్థినికి రు. 116 మెరిట్ స్కాలర్‌షిప్ యివ్వాలని యీ సంఘం నూతన కార్యక్రమం తీసుకొన్నది.

ఆలమూరులో జిల్లా వ్యవసాయ మహాసభ జరుపుటకై నిర్ణయం

రామచంద్రపురం, జనవరి 22

రామచంద్రపురం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యాలయంలో తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సమావేశం శ్రీచందారులక్ష్మణస్వామి అధ్యక్షతన జరిగింది.

జిల్లా మహాసభ మార్చిలో ఆలమూరు గ్రామంలో జరుపుటకై నిర్ణయం తీసుకున్నారు. సంఘ సభ్యత్వం జనవరి నెలాఖరులో పూర్తిచేయాలని కూడా నిర్ణయం తీసుకున్నారు.

తర్వాత నిడుపేదలకు ప్రభుత్వం యిచ్చే ఇండ్లస్థలాలలో జాప్యం జరగకుండా తొందరగా జరిగేట్లుగా పరిస్థితులను రాజమండ్రి ఆర్. డి. ఓ కు విశదపరుచుటకు తాలూకా సంఘ అధ్యక్ష, కార్యదర్శులతో రాయదారం వెళ్ళుటకు కూడా నిర్ణయం తీసుకున్నారు.

వరంగల్ జిల్లా వార్తలు

ఉగ్రవాద నాయకుని ప్రకటనలోని నిజానిజాలు

వరంగల్, జనవరి 22

వరంగల్‌జిల్లా కడవెండి గ్రామంలో జరిగిన శ్రీ మోహన్‌రెడ్డి హత్యతో తమ పార్టీకి ఏమీ సంబంధములేదని ఇటీవల ఉగ్రవాద నాయకుడనని చెప్పుకుంటున్న శ్రీ నల్లా నర్సింహులు వంచిన కపటత్రాలలోని యదార్థాలపై లోగడ వీరు ఈ హత్య సందర్భంగా అవలంబించిన వైఖరిని విశదం చేస్తూ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కొండపల్లి గోపాలరావు ఒక ప్రకటన చేశారు.

ఉగ్రవాద నాయకుడైన శ్రీ నల్లా నర్సింహులు స్వంతగ్రామమైన కడవెండిలో ఈ పార్టీ నిర్మాణం అంతగా లేకున్నా దాని ప్రభావం చుట్టుపట్ల గ్రామాల్లోవుంది. శ్రీ మోహన్‌రెడ్డి హత్యకు పూర్వం ఈ గ్రామంలో శ్రీ తరిమల నాగిరెడ్డి బహిరంగ సభ జరిగింది.

శ్రీ మోహన్ రెడ్డి సంస్మరణార్థం జరిగిన బహిరంగ సభలో ఉగ్రవాద పార్టీ మినహా కాంగ్రెసు, కమ్యూనిస్టు, మార్క్సిస్టులు పాల్గొన్నారు

శ్రీ రెడ్డిని హత్య చేసిన వారిని ప్రజలు పోలీసులకు అప్పగించారు. హంతకుల్లో అందాజీ అనేవ్యక్తి ఉగ్రవాదులకు సంబంధించినవాడని ప్రాంతీయులకు తెలుసు. విప్లవ కమ్యూనిస్టు వినాదాలను కడవెండి గ్రామంలో గోడలపై రాసింది ఈహంతకులే

శ్రీ రెడ్డి అంత్యక్రియల్లో స్మారకసభల్లో పాల్గొన్న నాయకులపై శ్రీ నల్లా నరసింహులు తమ అక్కసును వెళ్ళగక్కాడు. కాని కాంగ్రెస్‌వారితో చేతులుకలిపి వీరు మానుకోట తాలూకాలోని కరీయపాలెంలో శ్రీ సోలి వీరస్వామిని హత్య చేశారన్న విషయం పాఠకులకు విదితమే, ఈ కేసు వరంగల్ న్యాయస్థానంలో వుంది,

పార్టీసభ్యత్వ ఉద్యమం

మానుకోట, వర్ధన్నపేట వరంగల్ పట్టణం. వరంగల్‌తాలూకాలో కమ్యూనిస్టు సభ్యత్వం మొత్తం వేయిపునరుద్ధరించడమేకాక క్రొత్త సభ్యులను చేర్చుకోవటమే జరిగింది. సభ్యత్వ ఉద్యమం చురుకుగా సాగుతున్నది. మొత్తం నాలుగు వేల సభ్యత్వం కోటా పూర్తికై కృషి సాగుతున్నది.

వరంగల్ పట్టణ బీడీ కార్మిక సంఘ జనరల్ కౌన్సిల్

ఈ నెల 18 వ తేదీన వరంగల్ బీడీ అండ్ సిగార్ కార్మికసంఘ జనరల్ కౌన్సిల్ శ్రీకృష్ణమూర్తిఅధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు.

సభలో 22 మంది ప్రతినిధులు పాల్గొన్నారు, పట్టణంలోవున్న సుమారు మూడు వేలమంది కార్మికులలో వేయిమంది ఈ సంఘం నిర్మాణంలో ప్రత్యక్ష భాగస్వాములుగా వున్నారు.

శ్రీ కృష్ణమూర్తి కార్మికుల పద్దతిపై రిపోర్టు యిచ్చారు.

బీడీ కార్మికులకు తమ సహకారం అందిస్తామని పల్లెలలో కూడా బీడీ కార్మికులను అర్గనైజ్ చేస్తామని జిల్లా సమితి కార్యదర్శి శ్రీ గోపాలరావు తెలిపారు.

బీడీ కార్మిక సంఘం లెక్కల విషయం కూడా చర్చలు జరిగాయి.

చర్చల్లో శ్రీమతులు లక్ష్మమ్మ, సుశీల, వంగర వీరమ్మ, తలారుల లక్ష్మమ్మ, గరిగి నర్సమ్మ, మొదలగువారు పాల్గొన్నారు.

మహాసభ 28 వ తేదీన జరుపాలని నిర్ణయించారు ఈ సభకు రాష్ట్ర నాయకులు శ్రీయుతులు తోళ్ళ భద్రం, సత్యనారాయణ శ్రీమతి సరళాదేవిగార్లను ఆహ్వానించాలని తీర్మానించారు.

రాజమండ్రి వార్తలు

పంచదార కార్డుల జారీలో మోసం

రాజమండ్రి, జనవరి 22

గత సంవత్సరపు పాత కార్డుల స్థానే కొత్త కార్డులు ఇవ్వడానికి దొంగ కార్డులను రద్దుపరచడానికి కొంతమంది విలేకి లెవెల్ వర్కర్లను. ఇతర ప్రాంతపు ఉద్యోగులను రాజమండ్రి రప్పించారు. పాత కార్డులను తీసుకుని, వాటికి ప్రత్యామ్నాయంగా కొత్తకార్డులను ఇచ్చే మధ్యకాలంలో కార్డుకు ఐదుగు అ కార్డు యజమాని చిరునామా వివరాలు రాసి చిన్న స్లిప్పులను కార్డుదారులకు ఇవ్వడం జరిగింది కొత్తకార్డుడు ఇవ్వడానికి వార్డులలో పబ్లిసిటీనుపరిశీలన చేయడానికి నియమింపబడ్డ విలేకి లెవల్ వర్కర్లు, తదితర సిబ్బంది, రాజమండ్రి పట్టణం నివిధయం లేని కొత్తగా కావడం వల్ల వారికి లోపల విధంగా వార్డులలో కొన్ని ప్రాంతాలకి వెళ్ళకపోవడం, కొన్ని చోట్లకి వెళ్ళడం జరిగింది ఈ సందర్భంలో కొంతమంది ప్రబుద్ధులు తృణమో ఫణమో గుంజుకున్నారని కూడా తెలిసింది. వారికి ఓపిక ఉన్నంతమేర, తోచినవిధంగా అవకతవకగా లిస్టులను తయారుచేశారు.

విజిలెన్సుకమిటీ నియామకం

ఈలోగా పట్టణంలోని వివిధ సంస్థల ప్రతినిధులు, ప్రముఖులతో ఒక విజిలెన్సు కమిటీని సబ్ కలక్టర్ యేర్పాటు చేసి, మునిసిపల్ కౌన్సిలర్ల సంతకం వుంటే సంచారకార్డుదారుకొత్తదిఇస్తామన్నారు. అనేక మంది కౌన్సిలర్లు ఆడిగినవారికి లేదనకుండా సంచదార అప్లికేషన్లమీద సంతకాలుచేశారు.

అది మరీ తలనొప్పిగా తయారైంది, మరుసటి వడ్డతి మార్చి గ్రామసుసనలు, సంతకం కావాలన్నారు కొత్త కార్డులు పొందడం కోసం అధికార్లు అనేక ప్రకటనలు చేశారు.

ఈ సందర్భంలో ఒక్కొక్కరికి రెండు కార్డులున్న పుటనలు కూడా వున్నాయి.

కార్డుల పునఃపరిశీలన "కార్యక్రమం ప్రారంభించి ఆరు మాసాలు కావస్తున్నా" సంచదార కార్డుల సమస్య ఈనాటికీ ఒక సమస్యగానే ఉండిపోయింది కార్డులు దొరకని ఆశా. మరుగా వందలాది మంది కొత్త కార్డులకోసం టి ఎస్ ఒ ఆఫీసువద్ద ఎడిగాపులుపడి కూర్చుని కార్డులు లభ్యమయే మార్గంలేక బూతులు తిట్టుకుంటూ కొట్టు మిట్లాడుతున్నారు.

వచ్చే జనానికి సమాధానం చెప్పడం ఉద్యోగులకి ఒక సమస్యగా తయారైంది.

ఈ సంచదార కార్డుల విషయంలో కొన్ని లోపాలు ఉన్నమాట నిజ -ఒక లోటును సరిదిద్దడానికి "పైవ్యంచేస్తే ఉన్నముక్కు ఊడిపోయిందన్నసామెతగా" ప్రతుత్వాధికార్ల సంచదారకార్డుల వంపకం తయారైంది ఈ విషయంలో ఇప్పటికైనా సబ్‌కలక్టరు ఒక నిర్దిష్టమైన మార్గాన్ని అనుసరించడం అవసరమని జనం అంటున్నారు

ఈ సమస్య ఎరిష్కారానికి ఆయా వార్డులకు ఒక ప్రత్యేక ఉద్యోగిని కొన్ని లక్షల స్థానిక ప్రజాసంఘాల ప్రతినిధులను కలిపి వార్డులోని అన్ని ఇండ్లమధ్యవెళ్ళి కార్డులపరిశీలన చేసి, లోగడ కార్డులు వున్న వారికి కాక, రెండు కార్డులున్నవారికి ఒకకార్డు మాత్రమే వుండేలా చూడడం లోగడ స్లిప్పులు ఇచ్చిన వారికి, స్లిప్పులతో అప్లికేషన్ పెట్టినవారికి అసలు నిజంగా కార్డులు లేనివారికి వెంటనే కార్డులు ఇవ్వడం ఒక్కటే మార్గం.

సబ్‌కలెక్టరు ఈ పద్ధతిని వెంటనే చేపట్టాలని జనం కోరుతున్నారు. ఈ విషయంలో జాననసభ్యులు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి, జిల్లాకమ్యూనిస్టు సమితికార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ గారలు సబ్‌కలక్టర్‌తో పరిస్థితిని చర్చించారు.

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభకు చురుకుగా ఏర్పాట్లు

వరంగల్‌లో ప్రదేశ్ వ్యవసాయకార్మికసంఘ మహాసభకు వరంగల్‌పట్టణంనుండి శ్రీ కాశీరు. 100/- తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తలు రు 1000/- పా ఎల్లి కార్యకులు రు. 250/-, మానుకోట తాలూకా నుండి రు. 900/- రాజాపేట ప్రాంతంలో (ములుగుతాలూకా) రు. 500/- జనగాం తాలూకానుండి రు. 500/- ఎరికాలతాలూకా నుండి రు. 500/- నర్సంపేట తాలూకా నుండిరు. 400/- మొత్తం రు. 4150 వాగ్దానాలుగా వచ్చాయి మొత్తం రు. 20 వేలు వసూలు చేయాలని నిర్ణయం జరిగింది.

అటవీసాగుదార్లపై కేసులు

ములుగు తాలూకా సరిహద్దులో వున్న బూర్గంపాడు గ్రామమైన జానకిరపేటలో వున్న సర్వేనం. 126 సుమారు వేయిఎకరాల భూమి సాగుకు యోగ్యమైనవుంది. దానిలోని 400 ఎకరాలను పేదలు వ్యక్తులవయసరకోర్కి నేద్యంలోకి తెచ్చారు. ఇందులో ఆదివాసులు కూడా వున్నారు. ఈ భూమిని విస్తరణ క్షేత్రానికి యివ్వాలనే నిర్ణయానికి ఉపసంహరణ జరిగింది.

ఈ భూమి సాగుదార్లపై కొత్తగూడెం న్యాయస్థానంలో ప్రభుత్వం కేసులుపెట్టింది.

ప్రభుత్వం రైతులను క్రూరంగేవే ఈ దుష్ట విధానాలను ఇటీవల అఖిలాంధ్రానికి వెళ్లిన జిల్లాకమ్యూనిస్టుసమితికార్యదర్శిదృష్టికి రైతులు తెచ్చారు.

ఈ భూమిని తమవేద్యానికి కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

పైసలకి, 8 పైసలకి అమ్మతలపిన గుర్రపు దెక్క అగ్గిపెట్టె 10 పైసలకి కిర్లోస్కర్లలో అమ్మడం సర్వసాధారణమైంది. వేళ్ళమీద లెక్కించదగిన ఏ కొద్దిమందో తప్పితే అన్నికొట్లవారు ఆదేవిధంగా అమ్ముతున్నారు.

చాంబర్ మాజీ అధ్యక్షుని చిత్రపటావిష్కరణ

రాజమండ్రి పట్టణ వాణిజ్యమండలి మాజీ అధ్యక్షులు శ్రీ కొత్త రాంబాబు ఛాయాచిత్రాన్ని చాంబర్ అధ్యక్షులు శ్రీ కొవ్వూరి నాగిరెడ్డి అధ్యక్షతను జరిగిన ఒక ఉత్సవంలో దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు చాంబర్ కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఆ కొత్త రాంబాబు తమకు జరిపిన సన్మానానికి ఉపకృతిని సమాధానం యిచ్చారు.

శ్రీ దాసరి సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

ఆర్యాపురం అర్బన్ బ్యాంకు స్వర్ణోత్సవం

ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు స్వర్ణోత్సవం నేటి సాయంత్రం మునిసిపల్ చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షతను బ్యాంకు ఆవరణలో వైభవంగా జరిగింది.

ఇన్‌చార్జి కార్యదర్శి శ్రీ చాట్లపల్లి వెంకటేశ్వరరావు గడిచిన యాభై సంవత్సరాలలో బ్యాంకు గణనీయమైన అభివృద్ధిని సాధించిందని, 1919 జనవరి 13 వ తేదీన 27 మంది సభ్యులతో ప్రథమ సమావేశం లోను, 1275 రూపాయల వర్కింగు కాపిటల్ లోను 325 రూపాయల షేరు క్యాపిటల్ తోనూ ప్రారంభింపబడి ఈ నాటి 8089 మంది సభ్యులతోను, 2,72,360 రూపాయల వర్కింగ్ కాపిటల్ తోను 2,50,220 రూపాయల షేరు క్యాపిటల్ తోను బ్యాంకినడుస్తోందని, బ్యాంకు ప్రారంభించిన సంవత్సరంమినహా ఇంతవరకూ లాభాలే తీస్తున్నదని చెప్పారు.

శ్రీ ఉప్పులూరి స్వామినాథన్‌గారు వలువు ప్రముఖులు పంపిన శుభ సందేశాలను చదివారు.

దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు గారిని సన్మానించి శ్రీ సత్తిగంగిరెడ్డి సన్మాన పత్రం చదివారు.

మంత్రి శ్రీ రామలింగరాజు బ్యాంకి అధ్యక్షులు శ్రీ రాజారావు చిత్రపటాన్ని ఆవిష్కరించి స్వర్ణోత్సవ సభలను ప్రారంభించారు.

జాననసభ్యులు శ్రీ చిట్టూరి ప్రభాకర బాబరి కో.ఆపరేటివ్ ఉద్యమం నీళ్ళు కారిపోవడానికి కారణం ప్రజాసామ్య విరుద్ధ పద్ధతులే. కారణమన్నారు.

అనంతరం శ్రీయుతులు డా॥ ఎ. వి. నాగేశ్వరరావు, దాట్ల బలరామరాజు, ప్రగడ కోటయ్య, కరటూరి సూర్యనారాయణ ప్రభృతులు ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకి పురోభివృద్ధిని కాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

కల్నల్ డి ఎస్. రాజు బ్యాంకి స్వర్ణోత్సవసందర్భాన్ని అవిష్కరించి బ్యాంకిని ఇంత అభివృద్ధికరంగా నడపిన పాలకులను అభినందించారు.

ఉర్దూకు ప్రాంతీయ భాషా ప్రతిపత్తి

(4 వ పేజీ తరువాయి)

ఈ విజ్ఞాపనపత్రం తెలుగులోనూ, ఉర్దూలోనూ అచ్చువేయించి తెలుగువాళ్ళ సంతకాలుకూడా అధికంగా చేకరించాలని నిర్ణయించింది.

పటుల్‌సాహి కాలంనుంచీ తెలుగుకూ, ఉర్దూకూ సౌహార్దపూరితమైన సంబంధమున్నది. పరిపాలన విద్యాబోధనా భాషగా మారి పుష్టినొందిన తెలుగుభాషకు సహాదరిగా ఉచితస్థాన మలంకరించే ప్రతిపత్తి ఉర్దూభాషకు కలిగించాలని, తెలుగు భాషా ప్రజల తోడ్పాటుతో ఉర్దూభాషా ప్రజల ప్రభుత్వంమీద ప్రజాస్వామికమైన ఒత్తిడి తేగలమని ఆశిస్తూవున్నారు.

ఈ విజ్ఞానపత్రాన్ని రేపు బడ్జెటు సమావేశంలో సమర్పించాలనీ, జిల్లాలనుండి ప్రజాప్రతినిధులూ, నగరంలోని ప్రజల అధిక సంఖ్యగా జాననసభవద్ద ప్రదర్శన జరపాలనీ అదే సమయంలో జిల్లాలలో తలెత్తరాదనులూ, తాలూకాసీమల ముందూ ప్రదర్శనలు జరపాలని తీర్మానించింది.

ప్రజలు పోరాడి భాషా ప్రయోజనాలను, సాధించుకున్నారు. ఇప్పుడు తెలుగును పరిపాలనా భాషగానూ, విద్యా బోధనా భాషగానూ ప్రతిష్ఠించుకోవాలి ఉర్దూ భాషకు ప్రాంతీయ భాషా ప్రతిపత్తిని కల్పించాలి.

లోహిత గ్రామంలో వ్యవసాయ కార్మికసంఘ కార్యకర్తల సమావేశం

వరంగల్, జనవరి 22

వరంగల్‌జిల్లా వర్ధన్నపేట డివిజన లోహిత రామచంద్రాపురం, షాపురం గ్రామ వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశం ఈనెల 12 వ తేదీన శ్రీ చెర్కు సత్యనారాయణ అధ్యక్షతన లోహిత గ్రామంలో జరిగింది.

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. యూసూఫ్ యీ సమావేశానికి హాజరై, అనేక సమస్యల గురించి వివరించారు. వరంగల్‌లో జరుగనున్న ప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభకు అన్ని విధాల తోడ్పడాలనీ, జనవరి31 వ తేదీకి ప్రప్రథమ కార్మిక సత్యత్వం చేర్పించాలని నిర్ణయం తీసుకున్నారు.

శ్రీ కొండా లక్ష్మణ్‌ను కలుసుకొని వర్కర్లకు న్యాయం కలుగజేయాలని కోరారు.

ఆనాటి నుండి యిప్పటివరకు యీ విషయమై ఆందోళన జరుగుతూనే వున్నది. నెల్లూరు లేబరు ఆఫీసరు తన కన్సిలియేషన్ రిపోర్టును ప్రభుత్వానికి 4-11-1968 న పంపించి వున్నారు.

వివాదాన్ని లేబర్ కోర్టుకు పంపని స్థితి

అయినా యింత వరకుయీ వివాదాన్ని ప్రభుత్వం లేబరుకోర్టుకు పంపించలేదంటే ఎందుకు పంపించలేదో అర్థం కావడంలేదు.

ఇక్కడ మిల్లు యజమాని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తన జేబులో మనిషని చెప్పుకుంటున్నాడు.

ఇటువంటి వివాదాన్నే ప్రభుత్వం వెంటనే కోర్టుకు పంపించకపోతే యిక కార్మికులకు నివేదంగా న్యాయం జరుగుతుందో దుర్మార్గం.

ఈ మధ్య నెల్లూరు లేబరు ఆఫీసరు సూళ్ళూరుపేట వెళ్ళి అమిల్లులోనికి వెళ్ళబోతే వాచ్‌మన్ లేబరు ఆఫీసరును లోనికి రానీయలేదట. తన యజమాని పుత్రత్వమనిచెప్పాడట. ఇక అమిల్లాయజమానిని ఎటువంటివారో. ఆ మిల్లులోని కార్మికుల పరిస్థితి యేలాగుందనో ఊహించుకోడం అంతకష్టమైనపనికాదు

అందుచేతనే ఉద్యోగాలు పోగొట్టుకొనిన కార్మికులకు అండగా ప్రజల మద్దతును కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. కమ్యూనిస్టుపార్టీ కార్మికులకు పూర్తి అండదండలివ్వగలనని హామీ యిచ్చింది.

ఈ పుష్కరంలో ప్రథమ వర్యగా 25-1-1969 న సూళ్ళూరుపేటలో మిల్లు ఎదుట పెద్ద ఎత్తున మూకపుమ్మడి నిరాహారదీక్ష ఒకదినం సాగించాలని నిర్ణయించబడింది.

నెల్లూరు జిల్లాలేఖ

అభిరామి కాటన్ మిల్లు యజమాని దుశ్చర్యలు

కార్మికులను నిరశన దీక్షకు నెట్టిన పూర్వ రంగం వివరాలు

సూళ్ళూరుపేట, జనవరి 20

సూళ్ళూరుపేటలోని అభిరామ కాటన్ మిల్లు యజమాని అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక వైఖరికి నిరసనగా పని నుండి తొలగించిన కార్మికులను తిరిగి పనిలో పెట్టుకోవాలని ఈ నెల 25 వ తారీఖు నుండి అంచలవారిగా మూకపుమ్మడి నిరాహారదీక్షకు కార్మికులు సన్నద్ధమవుతున్నారు.

దీక్ష పూనారని మండిపడి ఆరోజుసాయంకాలం 4 గంటలకు మిల్లుయజమాని తన మిల్లునుపూర్తిగామూసివేసి కత్తిననుమారు 150 మందిని బయటికి తరిమివేశాడు.

అధికారులను లెక్కచేయనిస్థితి

లేబరు ఆఫీసరు, గూడూరు సబ్‌కలెక్టర్, డి. వై. యస్. పి. ఎవ్వరుచెప్పినా వినకుండా మిల్లును పూర్తిగా మూసివేశాడు. మిల్లు వర్కర్లు అందరు నానా యాతనలకు గురై తెట్టుకోలేక వుట్టకరు పోయారు. వర్కర్లందరూ చెల్లాచెదరై పోయారని తెలుసుకొని వివరాలు 18 రోజుల పిమ్మట మిల్లు యజమాని శ్రీ శివలింగం చెట్టియార్ తన మిల్లును 24-7-68 న మరల తెరిచాడు

కాని, తాను తొలగించివేసిన సుమారు 80 మంది వర్కర్లను పనిలోనికి తీసుకోకుండా తక్కినవారిని. మరికొంతమంది కొత్తవారిని పనిలోనికి తీసుకొని మిల్లు నడుపుతున్నాడు.

సూళ్ళూరు పేటలోని అభిరామ కాటన్ మిల్లు వర్కర్లుకు యూనియన్ లేదు యూనియన్ స్థాపించుకుంటే సహించివుండే పరిస్థితి లేదు. కొంతమంది వర్కర్లు ఒక గ్రూపుగా యేర్పడి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించి తమకు న్యాయం కలుగజేయవలసిందిగా లేబరు ఆఫీసరుకు రాసుకున్నారు. లేబరు ఆఫీసరు యీ వివాదాన్ని విచారించుటకు సూళ్ళూరుపేటలో మూడు నాలుగు వాయిదాలు వేశాడు. కాని ఒక్క పర్యాయం కూడా మిల్లు మేనేజిమెంటు హాజరుకాలేదు.

పైగా హాజరుకానని స్పష్టంగా చెప్పివున్నారుకూడాను. ఈ మిల్లు వర్కర్లకు జరిగిన అన్యాయాన్నిగూర్చి జిల్లా ప్రేడ్ యూ

విశాలాంధ్ర

1969, జనవరి 23 గురువారం

ఎక్కడికీ నడక

నిన్నగాక మొన్న ప్రభుత్వం ఉద్యోగుల సర్వీసు నిబంధనలంటూ ఒక ప్రకటన చేసింది. తమ బంధువుల రాజకీయ కార్యకలాపాలకు ఉద్యోగులను పూచీకత్తుగా ఉంచే అవమానకరమైన ఆచారాన్ను అందులో చేర్చింది.

అంతకుముందు, ప్రతిపక్షాలు ఎంతకాదన్నా వినక అత్యవసర సర్వీసుల నిర్వహణ బిల్లును ఆమోదింపచేసింది. ఏ ప్రభుత్వ శాఖనైనా అత్యవసర సర్వీసుగా ప్రకటించే హక్కును దఖలు పరచుకున్నది

ఇప్పుడివన్నీ చాలక, మరొక అడుగు ముందుకు - ప్రమాదకరమైన నియంతృత్వ మార్గంలో ముందుకు - సాగుతున్నది

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెహక్కును శాశ్వతంగా నిషేధించే బిల్లును రాబోవు పార్లమెంటులో ప్రభుత్వం ప్రవేశ పెడుతుందట

ఎక్కడికీ నడక ? ఎందుకీ నియంతృత్వ ధోరణి

కార్మికులకు వలనే, ప్రభుత్వోద్యోగులకు సైతం, తమ ఇబ్బందుల పరిష్కారానికి సమ్మెచేసే ప్రాథమిక హక్కున్నది. ఇవి కేవలం కార్మిక నాయకులు చెప్పే మాటకాదు. ప్రజాస్వామ్య వ్యవస్థ అన్నా, సాంప్రదాయాలన్నా విశ్వాసమున్న ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో వెలిబుచ్చుతున్న భావం పెక్కు న్యాయవాదులు సైతం పాల్గొన్న నాగపూర్ సదస్సు ఇదే తీర్మానం చేసింది.

పెట్టుబడిదారీ వ్యవస్థలో కార్మికులకు సమ్మెచేసే ప్రాథమిక హక్కున్నట్లే, నిరంకుశ ప్రభుత్వ యంత్రాంగం క్రింద ఉద్యోగులుగా పనిచేసే వారికి సైతం ఈ ప్రాథమిక హక్కున్నది. ఇట్టి హక్కు ఉన్నప్పుడే అధికారుల నియంతృత్వ పోకడలకు ఏ కొంచెమైనా హద్దు ఏర్పడుతుంది. ఈ హక్కు కూడా తీసివేస్తే ఇక ప్రజాస్వామ్య వ్యవస్థకు, నియంతృత్వానికి వ్యత్యాసమెక్కడ?

ప్రభుత్వం తలపెట్టిన బిల్లులో ప్రమాదకరమైన అంశాలు ఇంకా అనేకం ఉన్నాయి.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఒక సంయుక్త సంప్రతింపుల సంఘమూ మధ్యవర్తిత్వ బోర్డూ ఉంటాయి. కాని మధ్యవర్తిత్వ - సంఘానికి ఏ అంశాన్ని నివేదించాలనే నిర్ణయాధికారం ప్రభుత్వానికే ఉంటుంది. అవసరాల ప్రాతిపదికపై కనీస వేతనంవంటి కోర్కెలను ప్రభుత్వం ఈమధ్యవర్తిత్వ బోర్డుకు నివేదించదు.

సమ్మెలో పాల్గొన్నవారిపై ఉదారంగా ప్రవర్తిస్తున్నట్లు కొన్ని ప్రకటనలుచేస్తూ, మరొకవైపున ఉద్యోగులపై ప్రభుత్వం కక్షతో ప్రవర్తిస్తున్నది. ఫాసిస్టు పద్ధతులను అనుసరిస్తున్నది.

కేంద్రంలో కాంగ్రెసు పార్టికి గల మెజారిటీ పరిమితం. పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెసు అధికారంలో లేదు. నాలుగు పెద్ద రాష్ట్రాలలో త్వరలో మధ్యంతర ఎన్నికలు జరుగనున్నాయి. ఇట్టి పరిస్థితిలో కేంద్ర కాంగ్రెసు నాయకత్వం ఇట్టి విపరీతపు ఆలోచనలు చేయటమేమిటి? "వినాశకాలే విపరీత బుద్ధి" అన్నట్లు గాకపోతే

ఒకేఅంశంపైమంత్రుల భిన్న ప్రకటనలు

మైసూరు రాష్ట్ర శాసన సభలో హక్కుల తీర్మానం

బెంగుళూరు, జనవరి 20

ఒకే శాఖను నిర్వహిస్తున్న యిద్దరు మంత్రులు శాసనసభలో భిన్న ప్రకటనలు చేయవచ్చునా? అనే అంశంపై నేడు మైసూరు రాష్ట్రశాసనసభలో ప్రతిపక్షసభ్యులు సభా హక్కుల తీర్మానం ప్రవేశ పెట్టారు.

ఆరోగ్యశాఖ డిప్యూటీమంత్రి గత శుక్రవారం శాసనసభలో చేసిన ప్రకటనకు, తర్వాత ఆరోగ్యశాఖమంత్రిచేసిన ప్రకటన విరుద్ధంగా వుందని జనతాపక్ష సభ్యుడు శ్రీ కె. హెచ్. పాటిల్ తెలియజేస్తూ హక్కుల తీర్మానం ప్రవేశ పెట్టారు.

అటువంటి విరుద్ధ ప్రకటన ఫలితంగా సభా హక్కులు భంగంఘటిల్లలేదని చెబుతూ, తీర్మానానికి స్పీకరు అనుమతి నిరాకరించారు.

నెలలో కనీసం 10 రోజులు అధికారులు పర్యటన జరపాలని ఆరోగ్య శాఖాధికారి సర్క్యులర్ జారీచేశారని ఆరోగ్య మంత్రి శ్రీ పై. రామకృష్ణహెగ్డే, నిజంగా నలమేరకు ఆరోగ్యశాఖాధికారి నెలలో 10 రోజులకుమించి పర్యటనలు జరపరాదని ఆరోగ్యశాఖ డిప్యూటీమంత్రి శ్రీ జి. బసప్పన్న అంతకుముందు తెలియజేశారు.

డిప్యూటీ మంత్రి ప్రకటనను సరిచేసేందుకు ఆరోగ్యమంత్రి తనప్రకటన ద్వారా ప్రయత్నించినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు.

డిప్యూటీమంత్రి చేసిన తప్పుడుప్రకటనను తానుసరిచేసినట్లు ఆరోగ్యమంత్రి ప్రకటించేవరకు, ఒకేలాంటి పై మంత్రులు చేసిన రెండుప్రకటనలు శాసనసభ ఎదుట వుంటాయని ప్రతిపక్షసభ్యులు చెబుతారు.

డిప్యూటీమంత్రి ప్రకటన తప్పుఅయితే అందుకు సభలో విచారం వ్యక్తం చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణా ఉద్యమం

వరంగల్, జనవరి 20

తెలంగాణా రక్షణఉద్యమాన్ని బలపరుస్తూ ఈరోజు మధ్యాహ్నం 3 గం॥ కు విద్యార్థులు పూరేగింపుకు జరిపారు. ప్రదర్శనలో 2వేల మంది వీధి మహిళా కార్మికులు పాల్గొన్నారు. పూరేగింపువరంగల్ మున్సిపల్ పార్కునుండి ఒయలుదేరి ప్రధానవీధులమీదుగా సాగి అనంతలక్ష్మి కాలేజీకి చేరుకొంది.

ఆజాంజాహీ మిల్స్ ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. రాజనారాయణ, యం. కృష్ణమూర్తి, యం. వాలిదాస్, లక్ష్మీపతి, రాజారావ్ యన్. రామచంద్రన్. డి. వీరయ్య వై. రాములు, డి. ప్రతాప్ తదితరులు నాయకత్వం వహించారు.

రవీంద్రనాథ్ నిరాహారదీక్షను బలపరుస్తూ మూడవ దశం 48 గంటల నిరాహారదీక్ష ప్రారంభించింది.

వరంగల్‌లో జరిగిన బహిరంగ సభలో యం. కృష్ణమూర్తి, (బీడీ సిగర్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు) జి. ఉప్పలయ్య (పైప్ కార్మికుల యూనియన్ కార్యదర్శి) ప్రసంగించారు

సభకు శ్రీ కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ప్రతాప్, మాణిక్యరావు ప్రసంగించారు. విద్యార్థి నాయకులు నిద్దరు వందన సమర్పణ చేశారు.

అటవీ వనరుల అభివృద్ధికృషి

తిరువనంతపురం, జనవరి 21

కేరళ రాష్ట్ర అటవీ వనరులను అభివృద్ధి చేసేందుకు అటవీ పరిశ్రమల కార్పొరేషను ఏర్పాటు చేయాలని కేరళప్రభుత్వం యోచిస్తున్నది.

ఈ విషయాన్ని నేడు రాష్ట్ర శాసనసభలో అటవీ శాఖామంత్రి శ్రీ యం. కె కృష్ణన్ తెలియ చేశారు.

కార్పొరేషన్ ఏర్పాటు చేయటానికి గల అవకాశాలను పరిశీలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక అధికారిని నియమించిందని ఆయన తెలియచేశారు.

ఉర్దూభాషకు ప్రాంతీయభాషా ప్రతిపత్తి

అంజుమన్ - తరక్కీ-ఎ-ఉర్దూ సదస్సు డిమాండ్

అంజుమన్ తరక్కీ-ఎ-ఉర్దు ఆంధ్రప్రదేశ్‌లో ఉర్దూ సమస్యపై నొక సదస్సు ఏర్పాటు చేసింది. ఆంధ్ర ప్రదేశ్ విద్యామంత్రి సదస్సులో మాట్లాడుతూ, ఏ అల్పసంఖ్యాక వర్గమూకూడా తమ భాషకు ప్రత్యేక ప్రతిపత్తి కోరరాదనీ, ఉర్దూ భాషక్కూడా మరాఠీ, కన్నడ మొదలయిన భాషల కివ్వబడే ప్రతిపత్తియే యివ్వబడుతుందనీ అన్నారు ఆంధ్ర ప్రభుత్వం ఉర్దూ భాషకు ఏ రాష్ట్ర ప్రభుత్వమూ ఇవ్వనంత ప్రోత్సాహ మిచ్చిందనీ ఉర్దూ భాషీయులు ప్రత్యేక ప్రతిపత్తిని కోరరాదనీ, ఆలా కోరేట్లయితే ప్రభుత్వం యిప్పుడు చేస్తున్న మాత్రంకూడా, ఉర్దూ భాషకు చేయకం విరమించుకుంటుందని హెచ్చరించారు.

ప్రస్తుతం మహారాష్ట్ర మైసూరు సరిహద్దులలో ఒక లక్షమంది మహారాష్ట్రులూ, ఒక లక్షమంది కన్నడిగులూ ఉన్నారు. కాని అనంతపురంనుంచి అదిలాబాదువరకుగల ఆంధ్ర ప్రాంతంలో ఉర్దూ మాతృ భాషగాగల ప్రజలు నలభై లక్షలమందిదాకా ఉన్నారు. మహారాష్ట్ర, కన్నడ భాషలు మాతృ భాషలుగాకల ఆంధ్ర ప్రజలు, తమ తమ మాతృ భాషలలో ఉన్నత విద్యను అభ్యసించవలెనంటే తమ సరిహద్దులనున్న మహారాష్ట్ర, కన్నడ రాష్ట్ర ప్రాంతాలకుపోయే అవకాశముంది కాని ఉర్దూ భాషీయులు ఆంధ్ర రాష్ట్ర సరిహద్దులను దాటిపోయే అవకాశంలేదు. భారతదేశంలో ఉర్దూ రాష్ట్రమని ఒకటిలేదు. కాబట్టి ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకునే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులందరూ ఉర్దూ కూడా ప్రాంతీయ భాషేనని ప్రకటిస్తూ వచ్చారు. ఇప్పుడు విద్యాశాఖ మంత్రిగారి ప్రసంగాన్నిబట్టి ఆంధ్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకున్నట్లు తోస్తుంది.

అధికార భాషాచట్టం ఉల్లంఘన

అల్పసంఖ్యాక భాషా వర్గాలవారు గణనీయమైన సంఖ్యలో నివసించే ప్రాంతాల్లో గవర్నమెంటు ఆర్డర్లూ, ప్రకటనలూ, వగైరాలన్నీ ఆ మైనారిటీ ప్రజల భాషల్లోనే జారీచేయబడతాయని ఆంధ్రప్రదేశ్ అధికార భాషాచట్టం నిర్దేశిస్తున్నది అయితే యిప్పటి వరకూ, ఒక్క పెండరు నోటీసు తప్ప ఈ విధానాలన సంబంధమైన మరి యే యితర ప్రకటనలూ ఉర్దూభాషలో వెలువడలేదు. స్థానికంగా ఆ యా ప్రాంతాలకు వర్తించే నియమాన్ని ఆంధ్రప్రదేశ్ అంతటికీ వర్తింపజేస్తే అప్పుడు ముఖ్యమైన గజెట్ ప్రకటనలూ, బిల్లులూ, చట్టాలూ, ఓటర్ల లిస్టులూ అన్నీ ఉర్దూభాషలోకూడా ప్రకటించబడవలసి ఉంటుంది.

నేడు హైదరాబాదునగరంలో ఓటర్లజాబితాలు తెలుగు యింగ్లీషుల్లో ప్రకటిస్తున్నారు: తెలుగు ఉర్దూ భాషల్లో కాదు అందులోనూ ఐదు లక్షలమంది ఉర్దూ మాతృ భాషగాగల ప్రజలు నివసించే హైదరాబాదులో, ఈ పని జరుగుతున్నది. అధికార భాషాచట్టాన్ననుసరించి అల్పసంఖ్యాక భాషలు ప్రాంతీయ భాషలుగా గుర్తింపబడవలసిన ప్రాంతాలను నిర్ణయించితే యీ చిక్కులు కొంతవరకు తొలగిపోతాయి.

సముచిత నిర్ణయం

ఇటీవల జరిగిన అంజుమన్ తరక్కీ - ఎ - ఉర్దు సదస్సు ఉర్దూ మాతృభాషగా ఉన్న ప్రజలు రాష్ట్రం మొక్క రాజకీయ సామాజిక జీవితంలో పాల్గొనగలగటానికి వీలుగా, తెలుగుభాష నభ్యసించాలని తీర్మానించింది.

పరిపాలనా, విద్యా బోధనా ప్రజల భాషలో నిర్వహింపబడితేనేగాని, ప్రజాస్వామికం అభివృద్ధి కాజాలదు. కాబట్టి తెలుగుభాషలో పరిపాలన సాగించాలనీ, ఉర్దూ భాషకు సౌకర్యాలు కలుగజేయాలనీ అంజుమన్ కోరుతూవుంది. ప్రభుత్వ మామోదించిన త్రిభాషా సూత్రంవల్ల ఉర్దూ మాతృభాషగా కలిగిన విద్యార్థులు చాలా యిబ్బంది పాలౌతున్నారు వారు నాల్గుభాషలు నేర్చవలసి వస్తున్నది త్రిభాషా సూత్రం అమలు పరచడంవల్ల అల్పసంఖ్యాక భాషా

శ్రీ కె.యల్. మహేంద్ర

కార్యదర్శి హైదరాబాదు నగర కమ్యూనిస్టు సమితి

వర్గాలకు చెందిన విద్యార్థులు హిందీ, ఇంగ్లీషు తమ మాతృభాషనూ నేర్చుకుంటారు.

తెలుగుభాషఅత్యవసరమైనదై నప్పటికీదాన్ని అభ్యసించేఅవకాశంవారికికలగడంలేదు. అందువల్ల ఉర్దూ భాషీయులకు ఉర్దూను, తెలుగునూ, ఈ రెంటితో పాటు ఇంగ్లీషు గాని, హిందీనుగాని నేర్చుకునే అవకాశం కలుగజేయాలి. ఇలాచేస్తే అంతర్జాతీయ భాష ఇంగ్లీషునో, జాతీయభాష హిందీనో కోర్చవలసి వస్తుందనీ ప్రభుత్వం వాదిస్తున్నది. కాని ఇది ఎవరికి వారు తాము అనుసరించవలసిన వృత్తి అవసరాలను బట్టి ఉండే విషయం కాబట్టి వారి వారి వ్యక్తిగత నిర్ణయానికి వదలివేయవలసిన విషయము.

లేకపోతే ప్రత్యామ్నాయ విధిగా, ఇంగ్లీషూ హిందీలను నిర్బంధం చేసినా ఆ రెంటిలో ఎక్కటి ప్యాసుకావడం ప్రమోషను అర్హతగా నిర్దేశించకూడదు. అలా పరీక్షలు ప్యాసుకావాలనే నిర్దేశిస్తే విద్యార్థులు ప్రకృతి శాస్త్రాలనో, సామాజిక శాస్త్రాలనో నేర్చుకునే బదులు భాషల నభ్యసించడంలోనే కాలం వృథా చేయవలసి వస్తుంది. విద్యా విధాన లక్ష్యం నెరవేరదు.

తెలుగులో విద్యాబోధన నిక్కచ్చిగా అమలు జరపాలి

రాగల విద్యా సంవత్సరంనుంచీ తెలుగును కళాశాలల్లో బోధనా భాషగా ప్రవేశపెట్టాలనిప్రభుత్వం ఆలస్యంగానైనా సమయోచితమైన నిర్ణయమే చేసింది కాని అధికార భాషా చట్టాన్ని అమలుజరిపి, పరిపాలనలో తెలుగును పూర్తిగా ప్రవేశపెట్టలేదు. నిరంకుశ మన సత్వంతో కమడగట్టుకుపోయిన ఉద్యోగులు ఎరిపాలన ఇంగ్లీషునుంచి తెలుగులోకి మార్చడానికి ప్రతిబంధకంగా ఉన్నారు. ప్రజాస్వామికమన్నా, ప్రజల భాషన్నా వాళ్ళకి గిట్టదు. ఈ నిరంకుశ ఉద్యోగుల ప్రతిఘటనను అధిగమించి, తెలుగును ఎరిపాలనా భాషగా అవరణలో మార్చకపోతే, తెలుగు కళాశాలల్లో విద్యార్థులు చేరడం దుర్లభమైపోతుంది.

విద్యార్థులు తమ భవిష్యత్తు అనుమానస్పదంగా ఉండటాన్ని ఇష్టపడరు. గనుక బోధనా భాషపై ఎరిపాలనా భాష ప్రభావం చాలా వుంటుంది తమిళనాడులో తమిళ భాషాభిమానం చాలా హెచ్చుగా వుంది. అయినప్పటికీ తమిళ కళాశాలల్లో విద్యార్థి లెక్కువగా చేరలేదు. ఎరిపాలనలో ఇంగ్లీషుకు ప్రాబల్యమూ, ప్రాధాన్యతా ఇంకా ఉండటమే యిందుకు కారణం. ఇందువల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎరిపాలన యావత్తు ఫలానా తేదీకల్లా పూర్తిగా తెలుగులోకి మారాలి అని నిర్ణయం చేయాలి. పరిపాలనలోనూ, విద్యా బోధనలోనూ తెలుగు ప్రవేశపెట్టడాన్ని సుగమం చేసేందుకు అనువాదపు బ్యూరోకు తగినన్ని విధులను కేటాయిస్తే యెవరికీ అభ్యంతరం ఉండదు. తెలుగు అభివృద్ధియై ఇంగ్లీషు స్థానాన్ని ఆక్రమించడంమీదట ఉర్దూ భాషాభివృద్ధి అవారపడి ఉంటుందికాబట్టి ఉర్దూ భాషీయులు కూడా అలాంటి చర్యలను హృదయపూర్వకంగా సమర్థిస్తారు.

ప్రభుత్వం ఉర్దూభాషలో జూనియర్ కళాశాలలు ప్రారంభించాలి. లేదా యిప్పుడు ప్రారంభించబడ్డవాటిలో తెలుగు కళాశాలల్లోనే ఉర్దూభాషలో బోధించే తరగతులను ప్రవేశపెట్టాలి. ఉర్దూ జూనియర్ కళాశాలలు ప్రారంభం చేయడంకూడా కష్టంకాదు ఇందుకు ఉస్మానియా విశ్వ విద్యాలయంవారు డిగ్రీ తరగతుల వరకూ ఉపయోగించే పాఠ్యగ్రంథాలను అనువదింపజేసి సిద్ధంగా వుంచాలి.

బాధ్యత ఉర్దూ భాషీయులపై నెట్టడం సముచితంకాదు

కాని ప్రభుత్వం తాను వహించవలసిన బాధ్యతను ఉర్దూ భాషీయులైన ప్రజలమీదనే వదిలేస్తున్నది అవసరమైన నిధులను సేకరించుకుని ప్రైవేటు ఉర్దూ కళాశాలలను స్థాపించుకోమంటున్నది

అంజుమన్ సంఘం యిటీవల నొక సమావేశం జరిపి ఉర్దూభాష మాట్లాడే ప్రజల న్యాయమైన కోర్కెలకై ఆందోళన చేయాలని తీర్మానించింది ఇందుకొరకు పెద్దమొత్తున సంతకాలు సేకరించి శాసన సభాధ్యక్షుని కొక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని

(మిగతా 3 వ పేజీలో)

4లక్షల పార్టీనిధి

నెల్లూరు పట్టణ కమ్యూనిస్టు సమితి నిధికిరు 110వసూలు

నెల్లూరు, జనవరి 22

ఈ నెల 15వ తేదీ సంక్రాంతి సందర్భంగా నెల్లూరు టౌన్ నవాబుపేట నవలాక్ గార్డెన్స్‌లో ఎట్టణ కమ్యూనిస్టు సమితి నిధికి హుండీల ద్వారా రు. 110-25లు (ఒకవందా ఎదిమిదిపాయల ఇరవై అయిదు పైసలు) వసూలు చేయడం జరిగింది.

ఈ వసూళ్ళ కార్యక్రమంలో శ్రీయుతులు నేకురామిరెడ్డి, టి రాయుడు, యమ్. రామచంద్రయ్య, డి వెంకయ్య వి. హనుమంతరావు వి. నాగేశ్వరరావు, కర్నాటి రామయ్య, వగైరాలు, మహిళా కార్యకర్తలు శ్రీయుతులు వి. సూర్యాంబ, జి శకుంతలమ్మ, యమ్ సౌందర్యమ్మ, టి. యశోదమ్మ గారలు నాలుగు దళాలుగా యేర్పడి ఈ వసూళ్ళ కార్యక్రమాన్ని పోటాపోటీగాను వుత్సాహవంతం గాను నిర్వహించారు.

ఉస్మానియా లా పోస్టుగ్రాడుయేట్ల సంఘం ఏర్పాటు

హైదరాబాదు జనవరి 20

ఉస్మానియా విశ్వవిద్యాలయ లా పోస్టు గ్రాడ్యుయేట్ల సంఘ అడ్‌హాక్ కమిటీకి శ్రీ త్రంబకరావు దేశ్‌ముఖ్‌ను అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

ఉపాధ్యక్షులు శ్రీ గుమ్మరాజారావు ప్రధాన కార్యదర్శిగా శ్రీ సి మోహన్‌రావు, సంయుక్త కార్యదర్శిగా శ్రీ శ్రీనివాసరావు, కోశాధికారిగా శ్రీ వి. నాగేశ్వరరావు ఎన్నికయారు.

శ్రీయుతులు శివరాజ్ నాదేడ్, బాలకృష్ణ రాథే, సి. రామచారి, నరేష్ దేశ్‌పాండే, ఎం. ఎ. కాదిర్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయాల పోస్టు గ్రాడ్యుయేట్ల సంఘానికి సహకారం చేసి, వారిలో స్నేహాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ సంఘం ఏర్పడింది. ముఖ్యమైన, వర్తమాన న్యాయశాస్త్రసంబంధమైన అంశాలపైన అప్పుడప్పుడు గోష్ఠులు జరపడం వైద్యశాస్త్రానికి సంబంధించిన న్యాయ సూత్రాలపై ఆసక్తిని పెంపొందించడం కోసం యీ సంఘం కృషి చేస్తుంది.

ప్రపంచ బ్యాంకు పరిశీలక బృందం రాజమండ్రి ఆగమనం

రాజమండ్రి, జనవరి 19

నలుగురు సభ్యులతో కూడిన ప్రపంచ బ్యాంకుకు చెందిన ఒక పరిశీలక బృందం ఈ నెల 18 వ తేదీన యిక్కడకు వచ్చి గన్నవరం, అన్నంబల్లి, అక్కిచెర్లులను కొత్తపేట తాలూకాలోని వాడిపాలెంను, ధవళేశ్వరంలోని గొట్టపు బావి ఎత్తకాన్ని సందర్శించింది.

అనంతరం జరిగిన పత్రికాగోష్ఠిలో ఆ బృందం నాయకుడు ఇజ్రాయిల్‌కు చెందిన శ్రీ ఎ. గోలాన్ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు నుంచి భారత ప్రభుత్వం కొన్ని ఎత్తకాలకు సహాయం కోరినా ప్రాథమిక విషయ పరిశీలనకై తాము వచ్చినట్లుతెలిపారు.

తమ పరిశీలనలో కృష్ణా గోదావరి డెల్టా అభివృద్ధి, ముదుగు నీటి ఎత్తకం, ఉప్పుటేరు బృహత్పథకం. పోరంపాడు, నాగార్జున సాగర్, మైసూరులోని ఎగువ కృష్ణా పథకం, మహారాష్ట్రలోని జయక్‌వాడి ఎత్తకం మధ్య ప్రదేశ్‌లోని నర్మద నదిపై తాజై పథకం, గుజరాత్‌లోని మహీనదానాపథకంఉన్నాయి.

పరిశీలనానంతరం యీ ప్రాజెక్టులన్నిటిపై తమ సిఫారుసులను ప్రపంచ బ్యాంకు తుదినిర్ణయం కోసం సమర్పిస్తామని యిది మహత్తర బాధ్యతతో కూడిన పని అని ఆయన అన్నారు

గోదావరి బరాజ్ నిర్మాణాన్ని గురించి ప్రస్తావించగా అది కూడా కృష్ణా గోదావరి డెల్టా అభివృద్ధి పథకాలలో కలదని అయితే యిది పూర్తిగా యింజనీరింగు సమస్య అని గోలాన్ అన్నారు.

వ్యవసాయరంగంలో భారతదేశం ముఖ్యంగా గోదావరి డెల్టాకు సంబంధించి సంతవర్కు ఏ దేశానికి వెనకబడి వుందదని. గొట్టపువాపుల పథకం యిక్కడ బాగానే అమలు జరుగుతుందని చెప్పారు.

ఈ బృందంలో థాయ్‌లాండుకు చెందిన శ్రీ కె. ప్రాబిష్ అమెరికాకు చెందిన డి. కాంబెన్, ఆర్. ఫెయర్ బెర్గ్ కూడా వున్నారు.

ఈ బృందం వెంట తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎస్. కృష్ణన్ రాజమండ్రి సబ్ కలెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి, హైదరాబాదు డివైస్ డైరెక్టరు శ్రీ పి. ఎస్. రామచంద్రరావు, సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్‌కు చెందిన శ్రీ కె. మూర్తి, డిప్యూటీ డిజైన్స్ డైరెక్టరు శ్రీ ఎ. ఎస్. లోడీ, పి. ధర్మారావు, సూపరింటెండింగు కె. ఇంజనీరు శ్రీ కె. నాగేశ్వరరావు (దవళేశ్వరం) కూడా వున్నారు. (ఎ. పి)

కత్తిరింపులు

పోరాటరంగంలోకి ఉపక్రమించండి

మధ్యంతర ఎన్నికలకు సంబంధించిన ప్రాథమిక సన్నాహాలు ముగిశాయి. వచ్చే మాసం తొలి వారంలో ఎన్నికలు జరుగుతాయి. ఏదృష్ట్యా చూసినా ఈ పోరాటం తీవ్రంగాజరుగనున్నది. సార్వత్రిక సార్వత్రిక ఎన్నికల్లోఅధికారాన్నికోల్పోయినరాష్ట్రాల్లో తిరిగి అధికారాన్ని హస్తగతం చేసుకొనేందుకు కాంగ్రెసు శతవిధాల పోరుతున్నది.

జామెంత అట్టహాసం హంగామా చేసినప్పటికీ తమ పార్టి పరిస్థితి 1967 సార్వత్రిక ఎన్నికల నాటికన్నా నేడు ఘోరంగా వుందని కాంగ్రెసు నాయకులకు బాగా తెలుసు. దాని నైతిక, రాజకీయ క్షీణతతోపాటు, కాంగ్రెసుపార్టీ ఒక సంస్థగా ఇంకా విచ్ఛిన్నమైంది.

రెండోప్రక్క ప్రజాబాహుళ్యంలోని కాంగ్రెస్ వ్యతిరేక ఉద్రేకం నూతన రాజకీయ శిఖరాలను చేరింది. గత రెండు సంవత్సరాల కాలంలో జరిగిన అనేక వీరోచిత క్రియాశీల ప్రజా కార్యాచరణలు దీనిని రుజువు చేస్తున్నవి.

మధ్యంతర ఎన్నికలు జరుగనున్న 4 రాష్ట్రాలలోను కాంగ్రెస్‌పార్టీ మెజారిటీ సంపాదించుకోలేదనే సూచనలే కన్పిస్తున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో మహత్తర శక్తిగల ఐక్యసంఘటన స్పష్టమైన మెజారిటీని పొందగలనన్న విశ్వాసంతో వుంది. పరిస్థితి ఇచ్చిచంగా చూస్తే అనుకూలంగా వుంది; అయితే ఇతర శక్తులను కూడా తక్కువ అంచనావేయటం తీవ్రమైన తప్పిదమే అవుతుంది. ప్రభుత్వ యంత్రాంగం కాంగ్రెసుకు బహిరంగంగా అండపెట్టబడిదారులు అందజేస్తున్న అంతులేని ప్రవాహములు. సాంస్థాపరమైన సాంఘిక, ఇతర వత్తిడులు: అవినీతికి అలవాలమైన నిరంకుశ యంత్రాంగంయొక్క పక్షపాల పైఖరి కులం, మత, వైమనస్యాలు. కమ్యూనిస్టు, వ్యతిరేకత - ఇవన్నీ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి సాధనాలుగా వున్నవి. కాంగ్రెసు, అభివృద్ధి నిరోధక శక్తులకు అనుకూలంగా ఎన్నికల ప్రచార బాకాను గుత్త ఎత్తకకు ఇప్పటికే ప్రారంభించాయి

ఈ మధ్యంతర ఎన్నికలలో స్వార్థపర వర్గాలు అభివృద్ధినిరోధక శక్తులు కేవలం కాంగ్రెస్ పార్టి ఏనే అధారపడబంలేదు అవి జనసంఘానికిసూడా పెద్దపీటను వహాయం చేస్తున్నవి. బిహార్, ఉత్తరప్రదేశ్‌లో ఈ మతతత్వపార్టీ వందలాది అభ్యర్థులను రంగంలో దింపడానికి సాహసించడం యాదృచ్ఛికమేమీకాదు. తన బలానికి అనేక రెట్లు మించి పశ్చిమ బెంగాల్‌లోకూడా జనసంఘం బహుళ సంఖ్యలో అభ్యర్థులను పోటీ పెట్టింది. పంజాబ్‌లో అకాలీదళ్‌తో అది బహిరంగ ఒప్పందానికి వచ్చింది ప్రజాతంత్ర శక్తులను విచ్ఛిన్నం చేయడానికి, వాటి పురోగమనాన్ని అడ్డగించడానికి గాను కాంగ్రెస్ వ్యతిరేక భావాలను ఉపయోగించుకోవడమే అభివృద్ధినిరోధకుల ఉద్దేశ్యమై వున్నది కాంగ్రెస్ యిన్ని సంవత్సరాలుగా సేవిస్తున్న దోపిడీవర్గాలకే జనసంఘం సేవచేస్తున్నది. అయితేకాంగ్రెస్ నుండి జనసంఘానికు హారడమన్నది మతతత్వ దాదాపలం, ఫాసిజం. జాతీయ వినాశం దిశగా ఒకదర్శ ఔతుంది.

పశ్చిమ బెంగాల్‌లో మినహా మిగతా అన్ని రాష్ట్రాలలోను దురదృష్టవశాత్తు వామపక్ష, ప్రజాతంత్ర శక్తులలోని అనైక్యత పిలికలపై కాంగ్రెస్, జనసంఘం ఆధారపడుతున్నది. ప్రజాతంత్ర శక్తుల కార్యకర్తలలోని ఈ తీవ్ర అభిప్రాయం రెండు విషయాలను స్పష్టం చేస్తున్నది. ఒకటి. వామపక్ష, ప్రజాతంత్ర పార్టీల మధ్యసరస్వర పోటీని సాధ్యమైన మేరకు తగ్గించడానికి అవసరమైన ప్రతి ప్రయత్నమూ చేయాలి: వామపక్ష, ప్రజాతంత్ర పార్టీల పక్షంనుండి ఒకే అభ్యర్థి పోటీచేస్తున్నచోట, మిగతా పార్టీలన్నీ ఎటువంటి వెనుకంజ వేయకుండా ఆ అభ్యర్థికి సాధ్యమైన సకల మద్దతును అందజేయాలి, రెండవది, కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు సాధ్యమైనన్ని అధిక స్థానాల నుండి ఎన్నికకావాలి. వామపక్ష, ప్రజాతంత్రశక్తుల మధ్య ఐక్యతను నిర్మించుటకు కమ్యూనిస్టుపార్టీ విశాల మెరుగగుండా కృషి చేస్తున్నది. ఈ మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఓటమి పాల్జేయటం ఇదివరకటి పలెనే కీలక కర్తవ్యమైవుంది. అయితే జనసంఘం, ఇతర అభివృద్ధి నిరోధక శక్తులు పై చేయికావడాన్ని అనుమతిండ రాదు. వాటిని వెనక్కుకొట్టాలి.

న్యూఏజ్: సంపాదకీయం నుండి

జనవరి 10

మార్క్సిస్టుపార్టీకి కేరళ శాసనసభ్యుని రాజీనామా తలంపు

తిరువనంతపురం జనవరి 22

మార్క్సిస్టు పార్టీనుండి విడిపోవాలని తాను భావిస్తున్నానని మార్క్సిస్టుపార్టీకి చెందిన కేరళ శాసనసభ్యుడు శ్రీ కె. శేఖరన్ నాయర్ తెలియచేశారు.

ఈ విషయాన్ని ఎత్తికా విలేకరులకు తెలియచేస్తూ, వచ్చే శాసనసభా కాలంనుండి తనకు ఇండిపెండెంట్లతోపాటు ప్రత్యేక సీటును కేటాయించవలసిందిగా స్పీకర్‌కు లేఖ రాయనున్నానని శ్రీ శేఖరన్ తెలియచేశారు

నిరంకుశులైన మార్క్సిస్టుపార్టీ నాయకత్వం విధానాలతో తాను అంగీకరించలేనని శ్రీ శేఖరన్ పేర్కొన్నారు. పార్టీ అంతర్గత కార్యకలాపాలలో కూడా ప్రజాస్వామ్య పద్ధతులను అవలంబించటంలేదని ఆయన విమర్శించారు.

బస్ కార్మికుల సమ్మె వాయిదా

మద్రాసు, జనవరి 21

రేపు ప్రారంభం కావలసిన ప్రభుత్వ బస్ రవాణా కార్మికుల నిరవధిక సమ్మె వాయిదా పడింది.

డి. యం. కె ఆధ్వర్యానవున్న యూనియన్, జనరల్ వర్కర్సు యూనియన్‌తో కూడిన సమ్మె కార్యాచరణ కమిటీలో పై నిర్ణయాన్ని గైకొన్నారు.

నర్సాపురం మున్సిపాలిటీలో సర్చార్జి వసూలుపై వివాదం

మున్సిపల్ అధికారులకు రెట్ పెయర్సు సంఘం మధ్య జరిగిన సమావేశం విఫలం

నర్సాపురం, జనవరి 22

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం మున్సిపాల్టీవారు ఇళ్ల ఎన్నుపై సర్‌చార్జీ వసూలు చేస్తున్నారు.

ఈ ఎన్ను 1958 వ సంవత్సరం నుండి వసూలుచేస్తున్నారు. 15 రోజులు ముందు స్పెషల్‌నోటీసుఇచ్చి ఆస్వాధీనవసూలుచేయవలసివుండగా ఏ విధమైన ప్రకటన నోటీసు లేకుండా ఇది వసూలు చేయబడుతున్నది.

గత 10 సంవత్సరములు నుండి ఒక లక్ష రూపాయలు వసూలు కాకుండింది ఇందులో

కేంద్రఉద్యోగుల సమ్మెలపై శాశ్వత నిషేధానికి బిల్లు

వచ్చే పార్లమెంటు సమావేశంలో తీసుకురావడానికి కేంద్రప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ, జనవరి 21

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె హక్కును శాశ్వతంగా హరించే దారుణమైన సమగ్ర బిల్లును వచ్చే పార్లమెంటు సమావేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకరానున్నది.

కొన్ని ముఖ్యమైన అంశాలలో అత్యవసర సర్వీసుల నిర్వహణ దట్టానికి ఈ బిల్లు భిన్నంగా ఉంటుంది.

ఏ సర్వీసునైనా అత్యవసర సర్వీసుగా ప్రకటించడానికి ఆ సర్వీసులో సమ్మెను నిషేధించటానికి ప్రభుత్వానికి అధికారాలను అత్యవసర సర్వీసుల నిర్వహణ దట్టంలో దఖలు ఎర్పరచి, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలలో సమ్మెలను శాశ్వతంగా నిషేధించడానికి ప్రభుత్వం తీసుకురానున్న ఈ బిల్లులో ప్రతిపాదిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమస్యను దర్శించడానికి ఒక యంత్రాంగాన్ని రూపొందించడానికి ఈ బిల్లులో ప్రతిపాదిస్తున్నారు. ఈ యంత్రాంగం దాదాపుగా సంయుక్త సంప్రదింపుల యంత్రాంగం మాదిరిగానే ఉంటుంది దానికి కేంద్ర మంత్రివర్గం కార్యదర్శి అధ్యక్షులుగా ఉంటారు. గతంలో ఎదుర్కొన్న పరిణామాల ననుసరించి సంయుక్త సంప్రదింపుల యంత్రాంగం పని తీరులో కొన్ని మార్పులు చేయనున్నారని ఊహిస్తున్నారు.

మధ్యవర్తిత్వ బోర్డు

ఉద్యోగుల, ప్రభుత్వం మధ్య సమస్యలను చర్చించడానికి మరొక రకమైన మధ్యవర్తిత్వ బోర్డును ఏర్పాటు చేయడానికి క్రొత్త బిల్లు ఉద్దేశిస్తున్నారు. ఈ బోర్డు చాలా కొద్దిమందితోనే ఉంటుంది సంయుక్త సంప్రదింపుల యంత్రాంగం సమావేశంలో అంగీకారం కుదరని విషయాలపై ఈ బోర్డు చర్చిస్తుంది.

ఇటీవల కేంద్ర ఉద్యోగుల సమ్మెలో ప్రధానమైన డిమాండ్ అయిన అవసరాల ప్రాతిపదికపై కనీస వేతనం సమస్య, మధ్యవర్తిత్వ బోర్డు ఎదుటకువెళ్ళే అవకాశంలేదు, ఇలాంటి విషయాలపై నిర్ణయాలకు సంబంధించి ప్రభుత్వం విశేషాధికారాన్ని కలిగి ఉంటుంది.

సంయుక్త సంప్రదింపుల యంత్రాంగంలో ఆనంగీకారమైన విషయాలు మధ్యవర్తిత్వ బోర్డు ఎదుటకు వెళ్ళేముందుగా ఆ విషయాలపై నిర్ణయాధికారాన్ని ప్రభుత్వం కలిగి ఉంటుంది. ఒక ప్రత్యేకమైన సమస్యను మధ్యవర్తిత్వ బోర్డుకు నివేదించాల్సిన అవసరం ఎందుకు లేదో పార్లమెంటులో ప్రభుత్వం ప్రకటన చేయవలసి ఉంటుంది. పార్లమెంటు యిచ్చిన ఆదేశాన్ని నెరవేరుస్తుంది.

రెవిన్యూ ఉద్యోగిపై మిల్లు యజమానుల అఘాయిత్యం

కృష్ణాజిల్లా యన్. జి. వో. సంఘ అధ్యక్షుని ఖండన

విజయవాడ, జనవరి 21

పశ్చిమ కృష్ణా యన్. జి. వో. సంఘ అధ్యక్షులు శ్రీ జి. వి. రమణయ్య ఇలా ప్రకటిస్తున్నారు :

"ఈనెల 18 వ తేదీన విజయవాడలోని శ్రీరామా రైస్‌మిల్లు కంట్రాక్టర్ల కంపెనీవారు కొండపల్లికి చెందిన రెవిన్యూ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. వెంకటేశ్వర్లుపట్ల చాలా అమానుషంగా ప్రవర్తించారు తన విధులనిర్వహణకై వచ్చిన ఆ ఉద్యోగికి అటంకం కలిగించటమే కాక, అతనిపై చేయిజేసుకున్నారు. రికార్డులను స్వాధీనం చేసుకుని ఆ ఉద్యోగిని బలవంతంగా బైటికి నెట్టివేసారు కూడా తెలుస్తున్నది.

ఇది చాలా దారుణం. ఇట్టి గూండా చర్యల నుండి ఉద్యోగులకు ప్రభుత్వం రక్షణ కల్గించవలసిందిగా కోరుతున్నాను. పై ఘటనపై ప్రభుత్వం విచారణ జరిపి, నేరస్తులను శిక్షించాలని కోరుతున్నాను" అని ఆ ప్రకటనలో తెలియజేశారు.

లఘు పరిశ్రమలకు రు. 92 కోట్లు అప్పు

బొంబాయి జనవరి 21

లఘు పరిశ్రమలకు వాణిజ్య బ్యాంకులు ఈ సంవత్సరం జూన్ మాసం లోగా రు 92 కోట్లు అప్పు యివ్వాలనే లక్ష్యాన్ని రిజర్వు బ్యాంకు నిర్ణయించింది.

1968 జూన్ నాటికి ఈ రంగానికి వాణిజ్య బ్యాంకులు యిచ్చిన అప్పులు రు 181 కోట్లు వుంది.

ఇండియన్ మర్చెంట్స్ ఛాంబర్ "లఘు ఎగుమతులపెట్టుబడి సమస్య" అనే అంశంపై ఏర్పాటుచేసిన గోష్ఠిలో రేపు రిజర్వు బ్యాంకు డిప్యూటీ గవర్నర్ శ్రీ బి. యన్. ఆచార్యుల్ ఈ విషయాన్ని వెల్లడించారు

ఇప్పటి కాలంలో వాణిజ్య బ్యాంకులు డిపాజిట్లు రు 400 నుండి రు 450 కోట్లు వరకు సేకరిస్తే అందులో రు 300 కోట్ల నుండి రు 320 కోట్లు బ్యాంకులు అప్పుగా యిస్తాయని అన్నారు

అఫ్రికా దేశాలతో భారత్ వాణిజ్య ఒప్పందాలు

న్యూఢిల్లీ, జనవరి 21

కీన్యా, ఇథోపియా మరి కొన్ని దేశాలతో త్వరలో భారత ప్రభుత్వం వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటూ సంతకాలు చేయనున్నది.

ఈ దేశాలతో ప్రస్తుతం సంభాషణలు జరుగుతున్నాయి. త్వరలో ఘానానుండి ఒక వాణిజ్య ప్రతినిధివర్గం ఢిల్లీ రానున్నది.

కాంగో మడగాస్కర్‌లతో కూడా ఒప్పందం కుదుర్చుకోవాలని వాణిజ్యశాఖ అభిప్రాయ పడుతున్నది.

ఇంజనీరింగ్, ప్లాస్టిక్ వస్తువులు, ఇనుము, ఉక్కుసామాగ్రి, మందుల ఎగుమతికి ఘానాలో మంచి మార్కెట్టు లభ్యం అయ్యే అవకాశం వుంది.

డీసెల్ యింజన్లు, పంపులు, నట్టులు, కృత్రిమదారం, కీన్యాకు ఎగుమతిచేయటానికి మంచి అవకాశాలున్నాయి. 1966 - 67 లో భారత్ - కీన్యాల మధ్య రు. 13.88 కోట్ల వ్యాపారం జరిగింది.

కేరళ శాసనసభ వద్ద విద్యార్థుల ప్రదర్శన

అంచల్ లారీఛార్జీకి నిరసనగా

తిరువనంతపురం, జనవరి 21

క్విలన్ సమీపంలోని అంచల్ వద్ద విన్న విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీ ఛార్జీకి నిరసనగా కేరళ శాసనసభ ప్రధానద్వారం వద్ద నలుగురు విద్యార్థులు నినాదాలు యిస్తూ ప్రదర్శన జరిపారు.

ప్రదర్శకుల నినాదాలు విని, పలువురు శాసన సభ్యులు, పత్రికలవారు శాసనసభ బయటికి వచ్చేటట్టుటికి. పోలీసులు ప్రదర్శకులను, కంటోన్మెంటు పోలీసు స్టేషనుకు తీసుకుపోయారు.

కాంగ్రెసు అనుకూల కేరళ విద్యార్థిసంఘ అధ్యక్షుడు శ్రీ పి. పి. చాకో ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

మధ్యాహ్నం సచివాలయ ప్రధాన గేటు వద్ద, దళిత వారీగా పికెటింగ్ జరిపిన పలువురు విద్యార్థులను పోలీసులు అక్కడనుండి తరలించుకు పోయారు.

ప్రదర్శనలు జరిగే సమయానికి కేరళ శాసనసభ వివాదాస్పదమైన కేరళ విశ్వవిద్యాలయ బిల్లు తృతీయ పఠనంపై చర్చ జరుపుతోంది

కొన్ని పట్టణ కళాశాలలకు చెందిన విద్యార్థులు తరగతులకు హాజరుకాలేదు

క్విలన్‌లోని శ్రీనారాయణ కళాశాల విద్యార్థులు నేటి ఉదయం క్లాసులకు గైరు హాజరయ్యారు.

కళాశాలసమీపంలో మెయిన్ రోడ్డుమీదవెడుతున్న ప్రభుత్వరవాణా బస్సులను విద్యార్థులు ఆపుచేసి, రాళ్ళు రువ్వారు ఆ సందర్భంలో అక్కడికి వచ్చిన పోలీసు వ్యాన్ పైనకూడా రాళ్లు రువ్వినట్లు పోలీసులు తెలియజేశారు

సుమారు 300 మంది విద్యార్థి ప్రదర్శకులు ఫాతిమా కళాశాల భవనాలపై రాళ్ళు రువ్వడంతో కాంటీన్ నాశనమై పోయింది. కళాశాల ఆవరణలోని ఒక తాటాకు పాకకు ఫ్లిప్పు పెట్టగా, కాలేజి అధికారులు మంటలు ఆర్పివేశారు.

అంచల్ ఘటనలపై మంత్రి ప్రత్యక్షదర్యాప్తు

క్విలన్ జనవరి 22

కేరళ విద్యుచ్ఛక్తి, వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎం ఎన్. గోవిందనాయర్, పార్లమెంట్ సభ్యుడు శ్రీ పి. కె వాసుదేవనాయర్, ముఖ్య మంత్రి అంతరంగిక కార్యదర్శి శ్రీ వి. రాధాకృష్ణన్ అంచల్‌లో లాఠీఛార్జి, కాల్పులు జరిగిన ప్రదేశాల్ని నిన్న ప్రత్యక్షంగా పరిశీలించారు.

కాల్పులకు గురై కాలూకా కేంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంలో అరెస్టయిన వారిని కూడా పరామర్శించారు.

మొన్న జరిగిన పోలీసు కాల్పులకు నిరసనగా జిల్లాలోని నాలుగు కళాశాలల విద్యార్థులు, తొమ్మిది ఉన్నతపాఠశాలల విద్యార్థులు నిన్న తరగతులకు గైరుహాజరయ్యారు, నిన్న కూడా అంచల్‌లో అన్ని దుకాణాలు మూసివేయ బడ్డాయని వార్తలందాయి. అంచల్‌లో కట్టుదిట్టమైన పోలీసు కావలా ఏర్పాటు చేయబడింది.

రొడీషియా సమస్యపై విల్సన్ పాచిపాట

లండన్, జనవరి 21

రొడీషియాసమస్య పరిష్కారానికి బ్రిటన్ బలప్రయోగానికి పూనుకోవాలనే సూచన ఆచరణయోగ్యమైనది కాదని, ఆ ప్రతిపాదన ప్రమాదకరమైనదని బ్రిటన్ ప్రధాని విల్సన్ నేడు పార్లమెంటులో స్పష్టంచేశాడు.

కృత్రిమ జౌళి దుస్తుల దిగుమతిపై కంట్రోలు

అమెరికా యోచన

న్యూయార్క్, జనవరి 21

జౌళి వస్త్రాల మార్కిరిగానే, అమెరికాకు కృత్రిమ దారంతో తయారైన జౌళివస్త్రాలు, ఉన్ని దుస్తుల ఎగుమతిని స్వచ్ఛందంగా తగ్గించుకోవాలనే విషయంపై విదేశాలతో చర్చించాలని నిక్సన్ ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఇది అనధికారంగా అందిన వార్త అని న్యూయార్క్ టైమ్స్ పేర్కొన్నది.

ఎన్నికల ప్రచార సందర్భంగా నిక్సన్ జౌళి, ఉన్ని పారిశ్రామిక పేత్తలపై దిగుమతులపై కంట్రోలు విధిస్తామని హామీ యిచ్చాడు.

నిన్న నిక్సన్ పదవీ స్వీకారం చేసిన సందర్భంగా స్వేచ్ఛా ప్రపంచం రాజకీయ స్వేచ్ఛా వస్తు మార్కిడి స్వేచ్ఛా, అని ప్రసంగించిన విషయం పారిశ్రామికులకు విదితమే.

విదేశీ ప్రయాణాల సడలింపులు

న్యూఢిల్లీ, జనవరి 21

విదేశ సర్వీసులపై గల కొన్ని పరిమితులను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తొలగించింది.

ప్రస్తుతం యిచ్చిన మినహాయింపుల ప్రకారం విదేశాల్లో వున్న స్నేహితుడు భారత దేశ పౌరుని ప్రయాణానికి టికెట్లు కొనుగోలుతోసహా పూచీపడవచ్చు. ఇప్పటివరకు అమలులోవున్న నిబంధనల ప్రకారం నిర్ణీతమైన బంధుత్వ సంబంధాలు గలవారు మాత్రమే పై పూచీపని అర్హులుగా ఉండేవారు. యిప్పటి సవరణం ప్రకారం స్నేహితుడుకూడా ప్రయాణాల పిలుపుకు అర్హులౌతారు.

కొత్త నిర్ణయాల ప్రకారం కొన్ని ప్రయాణ పరిమితులను ప్రభుత్వం సడలించవలసిందిగా ప్రభుత్వం ఆదేశించింది.

ప్రణాళిక స్వరూపంపై త్వరలో నిర్ణయం

ఏమంత తొందర, సమగ్ర పరిశీలన చేద్దాం

— By Agreement With Sankar's Weekly

తక్కువ వ్యయంతో రోటరీ ప్రెస్ తయారీ

బొంబాయిలో మెకానిక్ చే

బొంబాయి, జనవరి 21

పూర్తిగా స్వదేశీ విడిభాగాలతో అధిక వేగంతో నడిచే రోటరీ ప్రెస్‌ను బొంబాయిలోని ఒక మెకానిక్ తయారు చేశారు.

ఇటువంటి రకమైన రోటరీ ఆసియాలో కల్లా మొట్టమొదటిదని. నైపుణ్యంలేని కార్మికులు కూడా దీనిని సులువుగా నిర్వహించవచ్చునని, కొద్దిపాటి హార్డ్‌వేర్‌లో అదే రోటరీని ఆధునికమైన లాభదాయకమైన వార్తా పత్రిక రోటరీగా మార్చవచ్చునని రోటరీ తయారీ కంపెనీ యజమాని గుర్దియాల్ హుందా ఆ రోటరీ పనిచేసే తీరును పత్రికల వారికి చూపించారు. శ్రీ హుందా మెకానిక్ కూడ.

ఈ రోటరీ రకపు 35 లక్షలు. ఇదే రకమైన రోటరీని దిగుమతి చేసుకుంటే దాని రకపు. 10నుంచి 15లక్షల దాగా ఉంటుంది.

వివిధ పైజులలో ఆరు రోటరీలు తయారు చేయాలని ప్రతిపాదించారు, రెండవ రోటరీ మరొక రెండు మాసాలలో తయారవుతుంది. మొదటి రోటరీ తయారీకి 8 మాసాలు పట్టింది.

రావల్పిండి, ఢాకాలలో విద్యార్థులపైపోలీస్ కాల్పులు

23 మందికి గాయాలు:100 మంది అరెస్ట్

ఢాకాలో పాక్షిక జీవితం స్తంభన

న్యూఢిల్లీ, జనవరి 21

అయూబ్ పాలనకు, పోలీసు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రావల్పిండి, ఢాకాలలో జరిగిన విద్యార్థి ప్రదర్శకులపై పోలీసులు జరిపిన కాల్పులలో 23 మంది గాయపడ్డారు. ఈ సందర్భంగా 100 మందిని అరెస్టు చేశారని నేడు పాక్ రేడియో ప్రసారం చేసింది.

ఢాకాలో నేడు సంపూర్ణ హర్తాళ్ జరగడంతో పాక్షిక జీవితం స్తంభించి పోయింది.

పోలీసు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన జరిపిన విద్యార్థి ప్రదర్శకులు నేటి ఉదయం ఢాకాలో పోలీసులు కాల్పులు జరపగా 9 మంది గాయపడ్డారు.

తూ. పాక్‌లో సార్వత్రిక సమ్మెకు సన్నాహాలు

తూర్పు పాకిస్తాన్‌లో సార్వత్రిక సమ్మె, హర్తాళ్‌తో సహా పోరాటం సాగించడానికి కార్యావరణ కమిటీ మూడు రోజుల కార్యక్రమాన్ని రూపొందించింది

పోలీసు దౌర్జన్యాలకు నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

రావల్పిండిలో

రావల్పిండిలో వివిధ ప్రదేశాలలో విద్యార్థి ప్రదర్శకులపై పోలీసులు కాల్పులు జరపగా 14 మంది గాయపడ్డారు.

అయూబ్ పాలనకు వ్యతిరేకంగా విద్యార్థులు ప్రదర్శనలు సాగించారు.

ఒకచోట ప్రభుత్వ బస్సును విద్యార్థులు దగ్ధం చేశారు, మరొక బస్సును విద్యార్థి నాయకుడు తీసుకొని వెళ్లారు

కొండచరియ కూలి 12 మంది మృతి

కాట్మాండూ, జనవరి 21

ఇక్కడికి సమీపంలో వున్న దినాగె వద్ద ఒక కొండపై త్రవ్వకాన్ని జరుపుతున్న కార్మికులపై నేటి మధ్యాహ్నం కొండచరియ కూలి 12 మంది జీవనం కప్పివేయబడినట్లు సమాచారం అందింది.

అదుగురి దేహాలను వెలికితీసి అస్పత్రికి పంపారు. మిగతా దేహాలకోసం పోలీసులు గాలిస్తున్నారు.

"తమిళనాడు విమోచనోద్యమం"

అధికార భాషా బిల్లుకు ప్రతిగా

తిరుచునాపల్లి, జనవరి 21

అధికారభాషాబిల్లును సంబంధించిన 17 వ అంశాన్ని తొలగించడంలో కేంద్రం విఫలమైన పక్షంలో వచ్చే ఫిబ్రవరిలో "తమిళనాడ్ విమోచనోద్యమాన్ని" ప్రారంభించాలని నేడు ఇక్కడ తమిళనాడు విద్యార్థుల "హిందీ అధికార వ్యతిరేక సదస్సు" తీర్మానించింది.

ఈ ఉద్యమాన్ని ప్రారంభించే తేదీని ఫిబ్రవరి మొదటి వారంలో నిర్ణయిస్తామని విద్యార్థినాయకుడు శ్రీజయపాలన్ తెలిపారు

300 కు పైగా ప్రతినిధులు హాజరైన ఈ సభ 10 మందితో కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నది.

చక్కెర ఉత్పత్తి తగ్గుదల

కలకత్తా, జనవరి 21

1968-69 చక్కెర సీజన్ మూడవ నెల అయిన డిసెంబరులో 447 000 టన్నుల చందదారు ఉత్పత్తి అయింది గత సంవత్సరం యిదే నెలలో 439,000 టన్నుల ఉత్పత్తి అయింది.

ఈ సంవత్సరం సీజన్ మొదటి మూడు నెలలలో మొత్తం 64 3000 టన్నులు ఉత్పత్తి కాగా, గత సంవత్సరం యిదే కాలంలో 7.08 000టన్నులుఉత్పత్తిఅయింది.

గుంటూరు పుగాకు నిల్వలు

స్పెయిన్‌కుత్వరలో ఎగుమతి ఏర్పాట్లు

హైదరాబాదు, జనవరి 21

గుంటూరు జిల్లాలో అమ్మకం కాకుండా నిల్వవున్న రు. 150 లక్షల విలువదేసే తక్కువ గ్రేడ్ వర్జీనియా పుగాకు ఒక నెలలోగా స్పెయిన్‌కు ఎగుమతి చేయబడుతుంది.

స్పెయిన్‌లోని ఒక పార్టీతో జరిగిన ఈ ద్విపక్ష ఎగుమతి. దిగుమతి ఒప్పందం ప్రకారం ఆ దేశంనుండి మన దేశంలో ఉత్పత్తి చేయబడని రసాయనిక పదార్థాలను దిగుమతి చేసుకోవలసివుంటుంది.

గుంటూరు ఇటీవల పుగాకు ఎగుమతి సమస్యను పరిష్కరించేందుకు ఢిల్లీ నుండి వచ్చిన అధికార బృందం ఉత్పత్తిదారులు, ఎగుమతి దారులతో చర్చించిన అనంతరం ఈవిషయం వెల్లడించింది.

ఈ సంవత్సరం 1250 లక్షల కిలోల పుగాకు ఉత్పత్తి అవుతుందని అంచనా వేయబడింది. ఇది గత సంవత్సరం ఉత్పత్తికన్నా 20 శాతం ఎక్కువ.

సత్యాగ్రహుల మీదుగా రైలు: ఒకరి మృతి

అహ్మదాబాదు జనవరి 21

ఇక్కడికి 14 మైళ్ళ దూరంలోవున్న కాంకారై రైల్వే స్టేషన్‌లో రైలు పట్టాలపై బైఠాయించిన సత్యాగ్రహుల పైగా రైలు వెళ్ళిన పరిణామంగా నేడు ఒకరు చనిపోయారు. అయిదుగురు గాయపడ్డారు.

ప్రస్తుతమున్న ఈ స్థానంలోనే స్టేషన్‌ను వుంచాలని సత్యాగ్రహులు సత్యాగ్రహాన్ని ప్రారంభించారు, ఇటీవలనే ఈ స్టేషన్‌ను మరో చోటికి మార్చుచేశారు.

సూరత్ జిల్లాలో మశూచి వ్యాధికి 32 మంది బలి

సూరత్, జనవరి 21

సూరత్ జిల్లాలో ఉధృతంగావున్న మశూచి వ్యాధి గత ఏడు వారాలలో 32 మందిని బలిగొన్నది. ఈ సమాచారాన్ని అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

డిసెంబరు 1 వ తేదీనుండి సూరత్ జిల్లాలోని 191 మందికి మశూచి వ్యాధి సోకింది. వైద్య శాఖాధికారులు ముందు జాగ్రత్తగా 1800 మందికి టీకాలు వేశారు. మరొక 17,000 మందికి తిరిగి టీకాలు వేయటం జరిగింది.

విజయవాడ - సికింద్రాబాద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలు

ఆరుగంటల వ్యవధిలో నడపడానికి సన్నాహాలు

హైదరాబాద్, జనవరి 21

సికింద్రాబాద్, విజయవాడల మధ్య ఆరు గంటల వ్యవధిలో ఒక ఎక్స్‌ప్రెస్ రైలును నడపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. ఎస్. స్వామినాథన్ నిన్న యిక్కడ ప్రకటించారు.

సికింద్రాబాదు కంటోన్మెంటు ఉపఎన్నిక వివరాలు

న్యూఢిల్లీ, జనవరి 21

సికింద్రాబాదు కంటోన్మెంటు నుండి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు జరిగే ఉపఎన్నిక ఫిబ్రవరి 17 వ తేదీన జరుగుతుంది.

ఈ నియోజక వర్గం నుండి ఎన్నికైన శ్రీ పి రామారావు మృతివల్ల యీ ఖాళీ ఏర్పడింది

నామినేషన్లు దాఖలుచేసే చివరి తేదీ జనవరి 23 పరిశీలన జనవరి 24 ఉపసంహరణ జనవరి 27 గా ప్రకటించారు।

70 లో రాజ్యాధినేతల ప్రత్యేక సమావేశం

ఉథాంట్ సంకల్పం

బనాస, జనవరి20

1970 లో జరిగే బనాస సంస్థాపక 25 వ వార్షికోత్సవం సందర్భంగా, సాధ్యమైనంత మెక్కువ సంఖ్యలో రాజ్యాల ప్రభుత్వాల, అధినేతల ప్రత్యేక సమావేశం జరగాలని ఐ. రా. స. కార్యదర్శి ఉథాంట్ నేడిక్కడ ప్రతిపాదించారు,

25 వ వార్షిక మహాసభ సన్నాహక సంఘ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన ఈవిషయాన్ని చెప్పారు.

బనాస ప్రణాళికలోని అంతర్జాతీయ భద్రత, నీతి సూత్రాలకు పునరుజ్జీవం గావడానికి యీ వార్షికోత్సవం అవకాశాన్ని కల్పించుతుందని అన్నారు.

జీవితభీమాపై ప్రభుత్వ నిర్ణయంలో జాప్యం

న్యూఢిల్లీ, జనవరి 21

జీవిత భీమాసంస్థను నాలుగైదు స్వయం ప్రతిపత్తి సంస్థలుగా ఏర్పాటుచేసే విషయంపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావడానికి మూడు, నాలుగు నెలలు జాప్యం జరగవచ్చునని అధికారయుతంగా తెలుస్తున్నది.

పరిపాలనా సంస్కరణల కమిషన్ నివేదికతో బాటు మురార్కా కమిటీ నివేదికను కూడా ప్రభుత్వం పరిశీలించనున్నది. అదాయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి జీవిత భీమాను నాలుగైదు స్వయం ప్రతిపత్తిగల సంస్థలుగా పునర్వ్యవస్థీకరించాలనే యోచన ప్రభుత్వానిదున్నది.

ప్రస్తుతంవున్న ఎల్. ఐ. సి మండలాలను స్వతంత్ర సంస్థలుగా ఏర్పాటు చేయాలని పార్లమెంటరీ కమిటీ సిఫార్సు చేసింది.

చైనా సంచారజాతి తిరుగుబాటు అణచివేత

హాంగ్‌కాంగ్, జనవరి 20

సోవియట్ - చైనా సరిహద్దులో గల సింకియాంగు రాష్ట్రంలోని అల్పసంఖ్యాక ఉయిఘుర్ సంచారజాతివారు జరిపిన తిరుగుబాటును చైనాప్రభుత్వ సైనికులు అణచివేసి, యీ పరిస్థితినుండి ఎమోజనం పొందాలని ప్రయత్నిస్తున్న సోవియట్ సరిహద్దు రక్షణ దళాల కుట్రను భగ్నం చేశాయని 'స్టార్' పత్రిక తెలియజేసింది.

స్టార్ పత్రిక కథనం యిలా కొనసాగింది: సింకియాంగ్ ప్రాంత రాజకీయ సైనిక నాయకుడైన వాంగ్ - ఎన్ - హువోను హువో అనుచరులు తరిమివేశారు. సుమారు 4 వేల మంది ఉయిఘుర్ సంచార జాతివారు తిరుగుబాటు చెయ్యగా హువో సైన్యం వారిని అణచివేసింది. ఈ పోరాటంలో విశేషంగా రక్తపాతం జరిగింది.

అంతలోనే సరిహద్దును అవతలి ప్రక్కనున్న రష్యన్లు రోడ్‌స్కీర్లను పెట్టుపని ఉయిఘుర్ ధాషీ ఎదురుతిరిగారని తమ అయుధాలతోను ఎత్తుగా మందుగుండుతోను సరిహద్దు దాటి వచ్చేయమని ఆహ్వానించారు.

సింకియాంగ్ సరిహద్దులో సోవియట్ యూనియన్ అణ్వాయుధాలను తెచ్చి పెట్టిందని గత వారంలో చెబుతూ వార్త చైనా రాయబారులు అంగీకరించినదని కూడా స్టార్ పత్రిక వ్రాసింది.

నియంత పాలనలో పాక్ ప్రజల జీవనం

మాజీ ఎయిర్ మార్షల్ అస్గర్ ఖాన్ విమర్శ

న్యూఢిల్లీ జనవరి 22

పాకిస్తాన్ ప్రజలు ప్రస్తుతం తీవ్రమైన ఆంక్షలకింద జీవిస్తున్నారని పాకిస్తాన్ మాజీఎయిర్ మార్షల్ అస్గర్ ఖాన్ పేర్కొన్నారు.

పాకిస్తాన్‌లోని వార్తాపత్రికలు, అనేక నిబంధనల క్రింద. ప్రభుత్వం చెప్పిన ప్రకారం నడుచుకోవలసి వస్తున్నది. ప్రచార సాధనాలైన రేడియో, టెలివిజన్లుకూడ ప్రభుత్వం చెప్పుచేతలలో వున్నాయని అవి మంచి చేయటానికి బదులు అస్థిరత్వాన్ని పెంపొందిస్తున్నాయని అస్గర్ ఖాన్ విమర్శించారు. పాకిస్తాన్ రేడియో ప్రసారం చేస్తున్న వార్తలను పదేశాలలోని పాక్ ప్రజలు హాజ విశ్వసించరని ఆయన అన్నారు.

పాక్ రేడియో ప్రసారాలను వినటానికి బదులు, ప్రజలు విదేశ రేడియో స్టేషన్ ప్రసారాలను వింటున్నారు. కొంతమంది భారత్ రేడియో కార్యక్రమాలను వింటున్నారు అని ఖాన్ తెలియజేశారు.

పన్నుల రూపంలో ప్రజలు చెల్లిస్తున్న ధనంలో ఎక్కువ భాగం రేడియో, టెలివిజన్లపై ఖర్చుపెడుతున్నందువలన, అవి సద్వినియోగం అయ్యే విధంగా చూడవలసిన బాధ్యతవున్నదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్నికోల్పోయింది మంత్రులు కనీసం ఏ పట్టణంలోనైనా బహిరంగంగా సభికులెదుటనికి భయపడవలసి వచ్చిందని అన్నారు.

తూర్పు, పశ్చిమ పాక్‌లలో వున్న ఆర్థిక అసమానత విషయం ప్రస్తావిస్తూ ఆర్థిక అసమానతలు అనేవి, తూర్పు పాకిస్తాన్‌కు సరయిన అధికారం ఇవ్వకపోవటంలోనే వున్నదని అన్నారు.

లాహు పశ్చిమ పాకిస్తాన్ ప్రజలచే పాలింపబడుతున్నా మనే భావన తూర్పు పాక్ ప్రజలలో వున్నదని అన్నారు.

తమిళనాడ్ మున్సిపల్ ఎన్నికలు వచ్చే నెలసుంచి

మద్రాసు, జనవరి 22

మద్రాసులో మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికలు వచ్చే నెలాఖరునుంచి ప్రారంభమవుతాయని తమిళనాడుస్థానిక పరిపాలనామంత్రి శ్రీ ఎం. ముత్తుస్వామి నిన్న పత్రికా విలేకర్లకు తెలియజేశారు.

84 మున్సిపల్ కౌన్సిళ్ళలో 70 కౌన్సిళ్ళకు మాత్రమే ఎన్నికలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. మిగతా ఎనిమిది మున్సిపాలిటీలలో ఎన్నికలు తరువాత నిర్వహించటం జరుగుతుందన్నారు. ఎన్నికలు ఫిబ్రవరి 23 25 తేదీలలో జరుగుతాయి.

ఈ మున్సిపాలిటీలలో 1967 లోనే ఎన్నికలు జరగవలసివుంది. అనేక కారణాలపై నాలుగుసార్లు వాయిదా పడ్డాయి.

దక్షిణ మండల అంతర్ ఆడిట్ హాకీ

ఫైనల్సులో ఎ. పి. ఎ. జి. ఆఫీస్

హైదరాబాద్, జనవరి 21

నేడిక్కడ జరిగిన దక్షిణ మండల అంతర్ ఆడిట్ హాకీ పోటీలో ఆంధ్ర ప్రదేశ్ అక్కౌంట్సు జనరల్ (ఎ. జి., ఆఫీసు జట్టు 2.0 గోల్సుతో ఆడిట్ అక్కౌంట్సు డైరెక్టర్ ఏ అండ్ టి. (మద్రాసు) జట్టును ఓడించి ఫైనల్సుకు చేరుకున్నది.

ఈరోజు జరిగిన మరొక పోటీలో హైదరాబాద్ డి. ఎ. ఎ ఏ అండ్ టి. జట్టు 1.0 గోల్సుతో కేరళ ఎ.జి ఆఫీసు జట్టును ఓడించింది. గెలుపుకు కారణమైన ఈ గోలును లెఫ్ట్‌హాఫ్ సాయిరెడ్డి పెనాల్టీ కార్నర్ నుండి కొట్టాడు

ఆంధ్ర ప్రదేశ్ ఎ. జి ఆఫీసు జట్టు పార్శ్వపు భాగంగా ఆడుతుండి సట్లయితే మరికొన్ని గోలులు చేసివుండేవారు. ఆంధ్ర ప్రదేశ్ జట్టు ఈ రెండు గోలులను అట రెండవ భాగంలో చేసింది మొదటి గోలును సెంటర్ ఫార్వర్డు అబిద్ అలీ చేశాడు రెండవ గోలును సరసింహా చేశాడు.

జాతీయ క్రికెట్ పోటీకి

ఆంధ్రప్రదేశ్ స్కూల్సు జట్టు

హైదరాబాద్, జనవరి 21

కలకత్తాలో జనవరి 27 వ తేదీనుండి జరిగే దాల్మియా స్కూలు బాయిస్ క్రికెట్ పోటీలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఆల్ సైంట్సు కాలేజీకి చెందిన డి సుందర్ రావు నాయకత్వం వహిస్తాడు.

జనవరి 27, 28 వ తేదీలలో జరిగే మొదటి పోటీలో ఆంధ్రాజట్టు అస్సాంపై ఆడుతుంది

ఆంధ్రప్రదేశ్ జట్టులో డి సుందర్‌రావు (కెప్టెన్) ముత్తికృష్ణా (వైస్-కెప్టెన్) ఇక్బాల్ అలీ నరసింహారావు, రాజీవ్ రాజ్ డి గోపాలకృష్ణారావు మజీద్ ముస్తఫా విజయరావు, రెహమాన్, సర్వర్, ముస్తఫా, హేమంత్ కుమార్, నరేందర్‌రావు, మాను సింగ్వహార్‌లు వుంటారు.

ఆంధ్రజట్టు గురువారంనాడు ఇక్కడనుండి బయలుదేరి కలకత్తా వెళుతుంది

కృష్ణా ఆర్. టి. ఆర్. సి. అధ్వర్యాన పరుగుపందాలు

విజయవాడ, జనవరి 22

కృష్ణాజిల్లా రోడ్ ట్రాన్సుపోర్టు రిక్రియేషన్ క్లబ్ అధ్వర్యాన జనవరి 25, 26 తేదీలలో 100, 1500 మీటర్ల పరుగు పందెములు నిర్వహింపబడుతు.

విజయవాడ ఎట్టుంటలో నివసిస్తున్న వారికి మాత్రమే ఈపోటీలు పరిమితం పోటీలలో పాల్గొనదలచినవారు ఎంట్రీలను జనవరి 23 వ తేదీలోపల శ్రీ సీతారాం (చీఫ్ ఇన్‌స్పెక్టర్, ఎ. పి ఎస్. ఆర్. టి. సి బస్ డిపో, విజయవాడకు వ పంపవలయును.)

ఇతరత్రగీతంలోపాటు ఆర్. టి. ఆర్. సి 25 26 తేదీలలో పోటీలు నిర్వహిస్తుంది. ఈపోటీలు విజయవాడ వ

విశాఖ మున్సిపాలిటీకి రు. 5½ కోట్ల బకాయిలు

కేంద్రానికి ఏటా రు. 84 కోట్ల ఆదాయంకూర్చే పట్టణంలో 41 శాతం జనాభా మురికికూపాల్లో నివాసం

[విశాలాంధ్ర విలేకరి]

విశాఖపట్నం, జనవరి 20

విశాఖ పురపాలక సంఘానికి గత ఎనిమిదేళ్లు సంవత్సరాలుగా వృత్తిపన్ను ఇండ్లపన్ను, తదితర పన్నులక్రింద రావలసి వున్న సుమారు 3½ కోట్ల రూపాయలు బకాయి రూపంలోనే వుండిపోయాయని. విశాఖ మున్సిపల్ చైర్మన్ శ్రీ జి.వి. రమణ గతరాత్రి ఇక్కడ ఒక సమావేశంలో మాట్లాడుతూ చెప్పడించారు.

ఆ బకాయిలలో 2½ కోట్ల రూపాయలను వసూలుచేసేందుకు అవకాశమున్నట్లు ఆయన తెల్పారు. ఆయన చెప్పినదానినిబట్టి ఒక కోటి రూపాయిలవరకు గడువు పెట్టిన ఫలితంగా మున్సిపాలిటీ సిబ్బంది వసూలు చేస్తూనే వున్నట్లు తీర్మానించబడుతున్నది.

మున్సిపాలిటీ యంత్రాంగంలో అవినీతి లంచగొండితనం పెద్ద ఎత్తున కొనసాగుతున్నట్లు ఆయన అంగీకరించారు.

41 శాతం మురికి కూపాల్లో నివసిస్తున్న ప్రజలు

విశాఖపట్టణంలో ప్రస్తుతం 41 శాతం జనాభా మురికివాడల్లో. అపరిశుభ్రమూ అనారోగ్యమూ అయిన వాతావరణంలో నివసిస్తూవున్నారని పరిస్థితులను మెరుగుపరచేందుకు వెనువెంటనే తగు చర్యలు గైకొనకపోతే, ప్రస్తుత పరిస్థితే మరికొంత కాలం కొనసాగితే మొత్తం పట్టణ ప్రజలంతా మురికివాడల్లో నివసించవలసివస్తుందని టౌన్ ప్లానింగ్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ రంగారెడ్డి గత రాత్రి ఇక్కడి ఒక సమావేశంలో మాట్లాడుతూ హెచ్చరించారు.

కేంద్రానికి ఆదాయం

విశాఖపట్నంలోని అనేక సంస్థల ద్వారా, కేంద్రానికి ఎమ్మెలరూపంలో ప్రతి సంవత్సరం 84 కోట్ల రూపాయలు ఆదాయం వుంటున్నదని శ్రీ రంగారెడ్డి తెల్పారు. రాష్ట్రాభివృద్ధికి కూడా ప్రతి ఏటా 3 కోట్ల రూపాయలు విశాఖనుండి ఆదాయం లభిస్తున్నదని ఆయన చెప్పారు. మున్సిపాలిటీకి 65 లక్షల రూపాయల మాత్రం లభిస్తుందని ఆయన చెప్పారు.

టౌన్ ప్లానింగ్ ట్రస్టుకు నిధులు లేవు

ఈ విధంగా విశాఖపట్నంనుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ. విశాఖపట్టణ అభివృద్ధి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నవి. ఇందుకు నిదర్శనగా 1969 మార్చాలనుండి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలనుండి ఒక పైసాకూడా టౌన్ ప్లానింగ్ ట్రస్టుకు లభించలేదని శ్రీ రంగారెడ్డి తెల్పారు. మున్సిపాలిటీకూడా టౌన్ ప్లానింగ్ ట్రస్టుకు నిధులు సమకూర్చటంలేదని ఆయన తెల్పారు.

పట్టణాభివృద్ధి పరిశీలనకు సమావేశం

విశాఖపట్టణం అత్యంత వేగంతో పెరుగుతున్నదృష్ట్యా పట్టణావసరాలను పరిశీలించి తగు ఎత్తుకాలను రూపొందించి, వాటి అమలుకు ఐక్యంగా కృషిచేసే దృష్ట్యా గత రాత్రి యిక్కడ శ్రీ తెన్నేటి విశ్వనాథం గృహంలో ఒక సమావేశం జరిగింది.

ఈ సమావేశాన్ని పార్లమెంటు సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఏర్పాటు చేశారు. సమావేశానికి కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. వి. భద్రం పట్టణ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ జి. వి. రమణ, శాసన మండలి సభ్యులు శ్రీ అచ్యుతరామరాజు (జనసంఘ్) ఇంకా షెడ్యూల్డు కులాల టౌన్ ప్లానింగ్ ట్రస్టు చైర్మన్ శ్రీ రంగారెడ్డి హాజరయ్యారు.

శ్రీ తెన్నేటి సమావేశ లక్ష్యాన్ని వివరించారు. పట్టణాభివృద్ధి అత్యంత వేగంగా సాగుతున్న దృష్ట్యా పట్టణావసరాలను తీర్చేందుకు చెన్నైలాగే అమలుజరుపవలసిన ఎత్తుకాలను అలాగే స్వల్ప, దీర్ఘకాలిక ఎత్తుకాలను రూపొందించి, వాటి అమలుకు అందరూ కృషిచేయాలనీ అన్నారు

పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. వి. భద్రం ప్రసంగిస్తూ గోదావరీ నదీ జలాలను విశాఖకు పైప్ లైన్ ద్వారా తరలించే ఎత్తుకాన్ని స్వల్పకాలిక ఎత్తుకంగానూ, గోదావరీ నదీ జలాలను కాలువ ద్వారా జిల్లా వ్యవసాయ అవసరాలకు తరలించే ఎత్తుకాన్ని దీర్ఘకాలిక, శాశ్వత కరువు నివారణ ఎత్తుకంగా ప్రభుత్వం చేపట్టేటట్లు చూడాలనీ, ఇందుకు జిల్లావ్యాప్తంగా ఐక్యంగా ఆందోళన సాగాలనీ అన్నారు.

పట్టణంలో మున్సిపల్ కార్మికులసంఖ్య పెంచవలసిన అవసరాన్ని ఆయనసూక్ష్మీకరించారు. 1939 లోనూ, 1969 లోనూ పట్టణంలో ఒకేసంఖ్యలో వీధులను శుభ్రంచేసేందుకు కార్మికులను నియమించటం ఆశ్చర్యకరమైన విషయమన్నారు. జనాభా పెరుగుదలను, పట్టణాభివృద్ధిని దృష్టిలోపెట్టుకొని కార్మికులసంఖ్యను హెచ్చించాలని ఆయన అన్నారు.

టౌన్ప్లానింగ్ ట్రస్టుచైర్మన్ శ్రీ రంగారెడ్డి ప్రసంగిస్తూ 'మాస్టర్ ప్లాన్' స్వరూపాన్ని స్థూలంగా వివరించారు.

పట్టణం పెరుగుదల ఏ మార్గాల్లో జరుగాలో నిర్ణయించేందుకు, ప్లానును అమలు పరచేందుకు ఉన్నతాధికారులు కలిగిన స్వయంపాలన సంస్థను ఏర్పాటుచేయాలని అన్నారు. పట్టణంలోని అత్యంత ఎలుకలుబడి హోటాలుకల్గిన వ్యక్తులు, సంస్థల ప్రాబల్యాన్ని వదలకుండా పట్టణాభివృద్ధి క్రమబద్ధంగా, శాస్త్రీయ పద్ధతిలో సాగేందుకు ఇలాంటి సంస్థ ఎంతైనా అవసరమని ఆయన పాల్గొన్నారు

సమావేశంలో మున్సిపాలిటీకి సంబంధించిన వ్యవహారాలపై పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ జి. వి. రమణ, మాజీ చైర్మన్ శ్రీ టి. ఎస్. ఎన్. రాజు శాసనమండలి సభ్యులు శ్రీ అచ్యుత రామరాజు, శ్రీ పైడి తల్లి నాయుడు, శ్రీ సూర్యారావు ఇంకా పెక్కుమంది అనేక సూచనలు, అభిప్రాయాలు చెప్పారు.

ఈ సమావేశం ప్రాథమికంగా అభిప్రాయ మార్పిడికోసం ఉద్దేశించబడింది. ఆ తర్వాత పట్టణాభివృద్ధికి తీసికోవలసిన నిర్దిష్టమైన తర్కలను గురించి త్వరలో మళ్లీ జరుగుతాయని తెల్పారు. ఇందుకు గాను సమావేశంలో ఒక సారథ్య సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

స్థానిక గ్రంథాలయ సంస్థ
విశాఖపట్నం
టెండరు నోటీసు

విశాఖపట్నం జిల్లా స్థానిక గ్రంథాలయ సంస్థకు సుమారు రు. 1800/- (అక్షరాలా ఎనిమిది వందల రూపాయలు) విలువగల సాధారణ స్టేషనరీని సరఫరా చేయుటకు నీలు వేసిన పెంపక్షు విశాఖపట్నంజిల్లా స్థానిక గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగారికి 31-1-69 తేదీ సాయంత్రం 5 గంటలోగా పంపవలెను. పూర్తి వివరములు మరియు ఈ ఆఫీసు నందు ఎవిమేళలలో తెలుసుకొనవచ్చును.

సి. గోవిందరావు,
కార్యదర్శి
స్థానిక గ్రంథాలయ సంస్థ, విశాఖపట్నం.

నిషాశాఖ దాడుల్లో రు. 60 వేల విలువగల ధాన్యం పట్టివేత

హైదరాబాదు, జనవరి 21

రాష్ట్ర నిషాశాఖ అధికారులు గత వారంలో 60 మంది దొంగరవాణాదారులను మరో యిద్దరిని పట్టుకొని వారినుండి రు 60 వేల విలువచేసే 560 క్వింటాల్స్ ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఈ దాడులు చిత్తూరు, అదిలాబాదు, నల్గొండ, విశాఖపట్నం, కర్నూలు జిల్లాలలో జరిగాయి.

అదిలాబాదు జిల్లాలోని మందమర్రి గ్రామంలో చౌక దుకాణం యజమాని బ్లాక్ మార్కెటులో బియ్యాన్ని అమ్ముతుండగా అరెస్టుచేసినారు.

మిర్యాలగూడెంలోని లక్ష్మీనరసింహస్వామి రైసుమిల్లునుండి 482 క్వింటాల్స్ బియ్యం స్వాధీనం చేసుకొని ఆ మిల్లు పార్టనర్‌ను అరెస్టుచేశారు.

సర్వారావుపేటలో బ్లాక్ మార్కెట్ చేస్తున్న కిరోసిన్ డీలర్ శ్రీ డి చెన్నయ్య నుండి 10 480 లీటర్ల కిరోసిన్ జప్తు చేసుకొని రు. 550/- జరిమానా విధించారు. జరిమానాచెల్లించనిపక్షంలో 3½ నెలలు జైలు శిక్ష విధింపబడుతుందని తీర్పునివ్వబడింది.

మహబూబ్ నగర్‌లోని గద్వాలలో 11 మంది దొంగ రవాణాదారులను పట్టుకొని జరిమానాలువేసి వారి నుండి 66 బస్తాల వరి ధాన్యం స్వాధీనం చేసుకున్నారు.

88 కిలోల గంజాయి పట్టివేత

న్యూఢిల్లీ, జనవరి 21

పార్సిల్ చేయబడిన రెండుబట్టల బేళ్ళలో వున్న 88 కిలోల గంజాయిని గత రాత్రి రైల్వే పోలీసులు ఢిల్లీ స్టేషన్‌లో పట్టివేశారు. ఈ పార్సిల్స్ బీహార్‌నుండి పంజాబ్‌కు బుక్ చేయబడ్డాయి.

సోవియట్‌కు వాగన్ల ఎగుమతి

రెండోదఫా చర్చలు వచ్చేనెల ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 22

భారతదేశం నుంచి 54 వేల రైల్వే వాగన్లను సోవియట్ కొనుగోలుచేసే విషయంపై ఉభయ దేశాల మధ్య రెండవ దఫా సంప్రదింపులు వచ్చే నెలనుంచి ప్రారంభమవుతాయని అధికార పూర్వకంగా నిన్న తెలియవచ్చింది.

సంప్రదింపుల నిమిత్తం ఒక సోవియట్ బృందం భారత్‌కు రానున్నది. వాగన్ల నిర్మాణపరిశ్రమలో ఉత్పాదకశక్తినిపూర్తిగా వినియోగించుకొని 1975-76 నాటికి రష్యాకు ఎగుమతి చేయవలసి వుంటుంది. ఈఒప్పందం వల్ల భారతదేశానికి రు. 800 కోట్లుఆదాయం లభిస్తుంది.

మొదటిదఫా సంప్రదింపులు గతనవంబర్‌లో మాస్కోలో జరిగాయి, కాని వాగన్ల ధర విషయంపై ఎట్టి నిర్ణయానికి రాలేదు. ప్రైవేటు పరిశ్రమలు రు 110 వేలు కొటేషన్ ఇవ్వగా, రైల్వేలు రు. 98 వేలు కొటేషన్ ఇవ్వాలని వాగన్ల ధర్లు ఎక్కువగా వున్నట్లుగా రష్యా అభిప్రాయ పడింది. వాగన్ల ధరల విషయంలో సంయుక్త పరిశీలన జరపడానికి ఉభయ పక్షాలు ఒక అంగీకారాన్నికుదుర్చుకున్నాయి.

ఉభయ దేశాల మధ్య 1969-70 లో వాణిజ్యం కింద వాగన్ల 16 నమూనాలను చేర్చాలని నిర్ణయం కుదిరింది

ఫిబ్రవరి 12 న పాకిస్తాన్‌లో సమ్మెకు పిలుపు

కరాచీ, జనవరి 22

ఫిబ్రవరి 12 వ తేదీన సార్వత్రికసమ్మెకు 8 పాకిస్తానీ ప్రతిపక్ష పార్టీలు నేడు పిలుపు యిచ్చాయి.

లాహోర్‌లో నిన్న జరిగిన సమావేశంలో ప్రతిపక్షపార్టీలు ఈ నిర్ణయం చేశాయి.

దేశంలో పార్లమెంటరీ వ్యవస్థను పునరుద్ధరించాలనీ పరోక్ష ఓటింగ్ పద్ధతిపై ఎన్నికలు జరపాలనీ, అత్యవసర పరిస్థితి రద్దుచేయాలనీ, రాజకీయ ఖైదీలను విడుదల చేయాలనీ, ఎత్తికల మీద, కార్మిక సంఘాల మీద ఆంక్షలను రద్దుచేయాలనికోరుతూ ఈ సమ్మెకు పిలుపు యిచ్చారు.

కాంగ్రెస్‌పై కబీర్ మోజు

కలకత్తా, జనవరి 22

పశ్చిమ బెంగాల్‌లో మధ్యంతర ఎన్నికల అనంతరం 'జాతీయ ప్రయోజనాల దృష్ట్యా' కాంగ్రెస్ మిశ్రమ ప్రభుత్వాన్ని స్థాపించడానికి ముందుకు రావాలని ఎ కోదక్ అధ్యక్షుడు హుమాయూన్ కబీర్ నిన్న యిక్కడ చెప్పారు.

ఈ రాష్ట్రంలో కాంగ్రెస్‌గానీ, ఐక్య సంఘటనగానీ తమస్వీయబలంపై అధికారం పొందే స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయజాలవన్నాడు.

కాంగ్రెస్‌తో కూడిన మిశ్రమ ప్రభుత్వంలో చేరడానికి ఏ పార్టీ అయినా విరాకరిస్తే అది దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పని చేయడమే అవుతుందని ఆయన అన్నారు.

పి.ఎస్.పి. నాయకునిప్రకటన

కాంగ్రెస్, మార్క్సిస్టుపార్టీలను మినహాయించి ఇతర జాతీయవాద సోషలిస్టు, ప్రజాతంత్రవాదులతో మిశ్రమప్రభుత్వంలో చేరడానికి తమ పార్టీ సిద్ధంగా వున్నదని పి. ఎస్. పి నాయకుడు శ్రీ ఎస్. ఎన్. ద్వివేదీ నిన్న యిక్కడ చెప్పారు.

మధ్యంతర ఎన్నికలు జరిగే నాలుగు రాష్ట్రాలలోనూ ఏ ఒక్క దానిలో సైతం కాంగ్రెస్‌పార్టీకి అధికారమైన మెజారిటీ లభించబోదని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌తో గానీ, మార్క్సిస్టుపార్టీతో గానీ మిశ్రమప్రభుత్వంలో పాల్గొనరాదని తమ పార్టీ యిదివరకే నిర్ణయం గైకొన్నదన్నారు.

మధ్యంతర ఎన్నికల ఫలితంగా, నామమాత్రపు మెజారిటీ గలిగిన కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై గాఢమైన ప్రభావాన్ని కల్గించగలదన్నారు.

ఉత్తరాది నాలుగు రాష్ట్రాల్లో రెండోసారి సైతం కాంగ్రెస్ ఓడిపోవడంతథ్యమన్నారు.

మంత్రివర్గంలో శ్రీ కామరాజ్ ప్రవేశం?

వ్యాఖ్యకు శ్రీ నిజలింగప్ప నిరాకరణ

న్యూఢిల్లీ, జనవరి 22

కేంద్ర మంత్రివర్గంలో శ్రీ కామరాజ్ చేరే విషయంపై వ్యాఖ్యానించడానికి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నిన్న నిరాకరించారు.

ఈ విషయంపై ప్రత్యక్షంగా శ్రీ కామరాజ్‌తో మాట్లాడితేనే తప్ప తాను ఏమీ చెప్పజాలనని శ్రీ నిజలింగప్ప తెలియజేశారు.

శ్రీ కామరాజ్ మంత్రివర్గంలో వుండకుండా పార్టీలో వుంటూ పార్టీని పటిష్ఠం చేస్తారా అని వచ్చిన ప్రశ్నకు తాను ఏమీ చెప్పదల్చుకోలేదని శ్రీ నిజలింగప్ప పేర్కొంటూ, ఈ విషయం శ్రీ కామరాజ్ అంతరంగిక విషయమని ఇది ఆయన నిర్ణయించుకోవాలని తెలియజేశారు.

నాగర్‌కోయిల్ విజయం అనంతరం శ్రీ కామరాజ్‌ను కలుసుకొనడం జరిగిందని ఆయన తెలియజేశారు.

గాలిబ్ అకాడమీ గౌరవ సభ్యుడుగా మైఖేల్ షోలకోవ్

న్యూఢిల్లీ, జనవరి 22

ప్రపంచ ప్రసిద్ధ సోవియట్ రచయిత, నోబుల్ బహుమతి గ్రహీతయిన మిఖైల్ షోలకోవ్ ఢిల్లీలోని గాలిబ్ అకాడమీ గౌరవ సభ్యుడుగా వుండడానికి అంగీకరించారు.

షోలకోవ్ గాలిబ్ అకాడమీ అధ్యక్షుడు హకీమ్ అబ్దుల్లా హమీద్‌కు ఒక లేఖవ్రాస్తూ ఈ అకాడమీ తనకార్యక్రమాన్ని ఇయ ప్రదంగా నిర్వహించాలన్న ఆకాంక్షను వ్యక్తీకరించారు.

గాలిబ్ మహాకవి శతవర్షంతి సందర్భంగా ఈ అకాడమీని నెలకొల్పిన విషయం పాఠకులకు విదితమే. ఒక గ్రంథాలయాన్ని ప్రారంభించడానికి, గాలిబ్ రచనలపై పరిశోధన సాగించడానికి ఈ అకాడమీ తలపెట్టింది.

నిజామూద్దిన్ ప్రాంతంలోని ఈ మహాకవి సమాధికి ప్రక్కన ఈ అకాడమీ భవనం ఫిబ్రవరి 21 న ప్రారంభింపబడుతుంది.



తెలుగులో
వి. ఐ. లెనిన్ గ్రంథాలు

1. సోవియట్ సోషలిస్టు ప్రజాస్వామ్యం —వి. ఐ. లెనిన్ రు. 1-80
2. మార్క్స్ - ఏంగెల్స్ - మార్క్సిజం „ రు. 2-70
3. మార్క్సిజంయొక్క చారిత్రకాభివృద్ధిలో కొన్ని విశిష్ట లక్షణాలు „ రు. 0-15
4. రాజ్యాంగ యంత్రం - విప్లవం „ రు. 0-35
5. సోషలిస్టు భావశాస్త్రము, సంస్కృతి „ రు. 0-25
6. విప్లవ పదజాలం „ రు. 1-20
7. లెనిన్‌గురించి ఆత్మబంధువుల స్మృతులు „ రు. 1-80
8. రాజ్యాంగ యంత్రం „ రు. 0-10

పోస్టేజి అదనం — ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, (ఏలూరురోడ్) విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజార్, హైద్రాబాద్

ADMARK



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: వేమూరిపల్లి శ్రీకృష్ణ, ముద్రణ: స్వతంత్ర ఆఫ్సెట్ ప్రింటర్స్, విజయవాడ-1.